PRABHATA SURYA

# ప్రభాత సూర్య

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వెల రూ.5/ - పేజీలు : 8 గురువారం 11 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## భారత్‌లో 100 మంది ఉద్యోగులను తొలగించిన ఒరాకిల్

టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా సహా పలు కంపెనీలు పెద్ద ఎత్తున లేఆఫ్‌లు ప్రకటించాయి. ఇందులో భాగంగా ఒరాకిల్ కూడా భారత్‌లో ఉద్యోగులను తొలగించింది. పునర్నిర్మాణంలో భాగంగా కంపెనీ భారత్‌లోని 100 మందికి పైగా ఉద్యోగులకు లేఆఫ్‌కు సంబంధించి లేఖలు పంపినట్టు సమాచారం. ఈ తొలగింపులు క్లౌడ్ విభాగంతో పాటు అన్ని విభాగాల్లోని ఉద్యోగులపై ప్రభావం చూపాయి. సంస్థాగత మార్పులలో భాగంగా ఈ తొలగింపు నిర్ణయం తీసుకునాం. తొలగించిన ఉద్యోగులకు 15 రోజుల జీతంతో పాటు ఏడాది వరకు వైద్య బీమా కవరేజీ అందిస్తామని కంపెనీ లేఖలో పేర్కొంది.


విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news


# గాంధీ సరోవర్‌కు 98.20 ఎకరాలు

- ప్రాజెక్టు కోసం రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించండి
- రాజ్‌నాథ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ వినతి
- మూసీ, ఈసా సంగమం వద్ద ప్రాజెక్టు
- ధ్యాన గ్రామం, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మిస్తామని వెల్లడి



సూర్య న్యూఢిల్లీ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు కేటాయించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బుధవారం రక్షణ మంత్రిని ఆయన అధికారిక నివాసంలో రేవంత్‌రెడ్డి కలిశారు. మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టనున్నట్టు తెలిపారు. గాంధీసర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మించబోతున్నామని, ఇందుకోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జి హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మిస్తామని వివరించారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అణచివేతపై

ధిక్కార పతాక చాకలి ఐలమ్మ: రేవంత్ అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సీఎం పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ మోగించిన యోధురాలు ఐలమ్మ అని పేర్కొన్నారు. సమ్మక్క–సారక్క, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని గుర్తు చేశారు.



## మేమిద్దరం మాట్లాడుకుంటాం

- పరస్పర భేటీకి ఎదురు చూస్తున్నాం
- వాణిజ్య ఒప్పందంపై ఉభయపక్షాల కృషి కొనసాగుతోంది
- అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడేందుకు తాను కూడా ఎదురుచూస్తున్నా
- సామాజిక మాధ్యమాల్లో మోదీ, ట్రంప్ ఉద్ఘాటన

3



## ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ

- బీజేపీ దేశవ్యాప్తంగా ఓట్లు దొంగిలిస్తోంది
- కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఉద్ధవ్ శివసేన, డీఎంకే ఎంపీల్లో కొందరు క్రాస్‌ఓటింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణలు
- దీనిపై విచారణ జరపాలి
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ



## కొనసాగుతున్న యూరియా కష్టాలు

- టోకెన్ల కోసం రైతుల మధ్య వాగ్వాదం
- ఓపిక నశించి రోడ్లపైకి వచ్చి ఆందోళనలు
- ఆదిలాబాద్ జిల్లాలో యూరియా కోసం రైతుల భిక్షాటన..
- మంచిర్యాల జిల్లాలో రైతులకు కుర్చీలు వేసి యూరియా పంపిణీ

## ఇష్టమొచ్చినట్లు ఎఫ్ఐఆర్‌లా?

- పోలీసుల తీరుపై హైకోర్టు అసహనం
- సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు చేస్తే కేసులు పెడతారా?
- సుప్రీంకోర్టు, హైకోర్టులు జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘిస్తారా?
- రాజ్యాంగంలో రాజకీయ విమర్శలకు రక్షణ ఉందన్న న్యాయమూర్తి
- పోలీసుల తీరుతో కేసులు, కోర్టుల్లో పిటిషన్లు పెరుగుతున్నాయని వ్యాఖ్య
- ఇష్టారాజ్యంగా, ఆటోమేటిక్‌గా, మెకానికల్‌గా అరెస్టులు అనుమతించబడవని స్పష్టీకరణ... కేసు నమోదుకు ముందే ప్రాథమిక దర్యాప్తు చేయాలన్న కనీస విధిని మరిచిపోవద్దంటూ హితవు



సూర్య హైదరాబాద్

రాజకీయ ప్రేరేపిత ఫిర్యాదులతో, సోషల్ మీడియాలో చేసిన విమర్శలు ఆధారంగా చేసుకుని ఇష్టమొచ్చినట్లు కేసులు నమోదు చేయడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. పోలీసుల తీరుతో కేసులతో పాటు కోర్టుల్లో పిటిషన్లు పెరిగిపోతున్నాయని వ్యాఖ్యానించింది. సోషల్ మీడియాలో విమర్శలు చేసినా.. సంబంధం లేని వ్యక్తి వచ్చి ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేస్తారా అని నిలదీసింది. కనీస చట్టాలు పట్టించుకోరా?.. సుప్రీంకోర్టు, - మిగతా 2లో

## ఒకే ఒక్కడు.. మోదీ

అత్యధిక ప్రజాదరణ ఉన్న నేతగా పదకొండేళ్లుగా టాప్‌లో మోదీ

సోషల్ మీడియాలో పోస్టు వైరల్

3





## మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం

- పొరుగు దేశాల పరిస్థితి ఎలా ఉందో చూడండి
- బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు వివాదంపై విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్య
- ఇండియా కూటమి పార్టీల పాలిత రాష్ట్రాల వాదనలను తోసిపుచ్చిన కేంద్రం
- 1970 తర్వాత కేవలం 20 ఉదంతాల్లోనే బిల్లుల ఆమోదంలో జాప్యం జరిగిందని వెల్లడి

3

## సాదాబైనామాలకు మోక్షం

క్రమబద్ధీకరణకు నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

భూ భారతి చట్టంలో ఇప్పటికే ప్రత్యేక సెక్షన్

9.80 లక్షల దరఖాస్తులకు దక్కనున్న హక్కులు

సూర్య హైదరాబాద్

తెల్ల కాగితాలపై రాసుకున్న భూ కొనుగోలు ఒప్పందాల (సాదాబైనామా) క్రమబద్ధీకరణకు రాష్ట్ర రెవెన్యూశాఖ బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2020 అక్టోబరు 12 నుంచి అదే ఏడాది నవంబరు 10 వరకూ వచ్చిన దరఖాస్తులను క్రమబద్ధీకరిస్తామని తెలిపింది. భూ భారతి చట్టం సెక్షన్–6లోని సబ్ సెక్షన్–1 కింద - మిగతా 2లో




# కర్ఫ్యూ గుప్పిట నేపాల్




- నిషేధాజ్ఞలు విధించిన సైన్యం
- నిర్మానుష్యంగా కాఠ్‌మాండూ
- తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ముగ్గురి పేర్లు తెరపైకి..
- అల్లర్ల ఆసరాగా జైళ్ల నుంచి 7వేల మంది ఖైదీల పరారీ
- రాజ్యాంగాన్ని మార్చాలని ఆందోళనకారుల డిమాండ్

2

# కర్ఫ్యూ గుప్పిట నేపాల్

కాఠ్‌మాండూ

ప్రభుత్వ నేతల అవినీతిపై నేపాల్‌లో చెలరేగిన హింస సద్దుమణిగింది. తీవ్ర హింసాత్మక ఘటనలు జరిగిన మంగళవారమే ప్రధాని కేపీ శర్మ ఓలిసహా మంత్రులు రాజీనామా చేయడంతో బుధవారం ఆందోళనకారులు శాంతించారు. దీనికితోడు సైన్యం నిషేధాజ్ఞలు విధించడంతోపాటు కర్ఫ్యూను అమల్లోకి తేవడంతో వీధుల్లోకి ఎవరూ రాలేదు. ఇక తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ముగ్గురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారికి జెన్–జెడ్ ఆమోదం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇదే అదనుగా దేశంలోని పలు జైళ్ల నుంచి 7,000 మంది ఖైదీలు పరారయ్యారు. ఇక త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు తెరిచారు. అయితే భారత్ నుంచి వెళ్లే విమానాలన్నీ రద్దయ్యాయి. దేశంలో శాంతి భద్రతల బాధ్యతలను మంగళవారం రాత్రి నుంచే చేపట్టిన సైన్యం.. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకూ దేశవ్యాప్తంగా నిషేధాజ్ఞలు విధించింది. సాయంత్రం 5 నుంచి గురువారం ఉదయం 6 వరకూ కర్ఫ్యూ అమల్లో ఉంటుందని ప్రకటించింది. కాఠ్‌మాండూ వీధుల్లో బుధవారం సైన్యం కవాతు నిర్వహించింది. ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించింది. దీంతో వీధులన్నీ బోసిపోయాయి. ఎటువంటి ఆందోళనలు నిర్వహించినా, విధ్వంసాలు, గృహ దహనాలకు పాల్పడ్డా, వ్యక్తులపై దాడులు చేసినా, ఆస్తులకు నష్టం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో సైన్యం హెచ్చరించింది. ఇదే అదనుగా అత్యాచారాలూ జరిగే ప్రమాదముందని, అటువంటి వాటిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. నేపాల్‌లో చిక్కుకుపోయిన విదేశీ పర్యాటకులు సమీపంలోని పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని సూచించింది.
అల్లర్లను అదనుగా తీసుకుని నేపాల్‌లోని వివిధ జైళ్ల నుంచి 7,000 మంది ఖైదీలు పరారయ్యారు. పశ్చిమ నేపాల్‌లోని జువైనల్ హోంలో జరిగిన ఘర్షణలో ఏడుగురు జువైనల్స్ మరణించారు. ఖైదీల పరారీ సందర్భంగా పలు జైళ్లలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఒక్క జుంప్కా జైలు నుంచే 1,575 మంది ఖైదీలు పరారయ్యారు.
అల్లర్ల కారణంగా మంగళవారం మూసివేసిన త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని బుధవారం సాయంత్రం తెరిచారు. వివరాల కోసం సంబంధిత విమానయాన సంస్థలను ప్రయాణికులు సంప్రదించాలని విమానాశ్రయ మేనేజ్‌మెంట్ సూచించింది. అయితే భారత్‌నుంచి వెళ్లే విమానాలన్నీ బుధవారమూ రద్దయ్యాయి. ఇందులో ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్ ఉన్నాయి.



**భారతీయ పర్యాటకుల పాట్లు**

విమానాలు రద్దు కావడంతో నేపాల్‌లో పలువురు భారతీయ పర్యాటకులు చిక్కుకుపోయారు. చాలా మంది హొటళ్లలోనే ఉండిపోయారు. ఒక్క హొటల్‌లోనే 150 మంది భారతీయులు ఉన్నారు. అందులో 20 మంది బెంగళూరుకు చెందినవారు. నేపాల్ పరిస్థితుల నేపథ్యంలో ఉత్తరాఖండ్ సరిహద్దు ప్రాంతాల్లో అప్రమత్తత ప్రకటించారు.
దిల్లీ–కాఠ్‌మాండూ బస్సు సర్వీసు రద్దయింది. ఈ బస్సు 1,167 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది.
నేపాల్‌లో మళ్లీ రాజరికాన్ని తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్‌పార్టీల ఆందోళన.

**నిరసనకారుల డిమాండ్లివే..**

ఆందోళనలతో ప్రభుత్వాన్ని కూలదోసిన జెన్–జెడ్ ఉద్యమకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చాలని, లేదంటే సవరణలు చేసి ప్రభుత్వ పాలనలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండు చేశారు. 3 దశాబ్దాలుగా రాజకీయ నేతలు దోచుకున్న ఆస్తులపై దర్యాప్తు చేపట్టాలని కోరుతున్నారు. ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అధికారికంగా అమరులుగా గుర్తించి, వారికి గౌరవంతోపాటు సాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిరుద్యోగం, వలసలు, సామాజిక అన్యాయం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరుతున్నారు. 'ప్రస్తుతం ఉన్న హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌ను వెంటనే రద్దుచేయాలి. వెంటనే ఎన్నికలు నిర్వహించాలి. విద్య, వైద్యం, న్యాయం, భద్రత, కమ్యూనికేషన్లలాంటి కీలక రంగాల్లో మార్పులు తీసుకురావాలి' అని డిమాండు చేస్తున్నారు.

**తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో..**

నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి, కాఠ్‌మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్తు బోర్డు మాజీ సీఈవో కుల్మన్ ఘీసింగ్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో కర్కి నేపాల్ అత్యున్నత న్యాయస్థానానికి సీజేగా పనిచేసిన ఏకైక మహిళ కావడం విశేషం. ఇక బాలేంద్ర షా.. బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. తాత్కాలిక నేత ఎంపికలో అధ్యక్షుడికి, జెన్–జెడ్‌కు సహకరిస్తామని నేపాలీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

**తెలంగాణ పౌరుల కోసం హెల్ప్‌లైన్**

నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు సహాయ, సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దిల్లీలోని తెలంగాణ భవన్‌లో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. నేపాల్‌లో తెలంగాణ వారు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే భవన్‌లోని వందన (౦91 9871999044), రక్షిత్‌నాయక్ (౦91 9643723157), సీహెచ్ చక్రవర్తి (౦91 9949351270)లను సంప్రదించవచ్చని తెలంగాణ భవన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ పౌరులు అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని సూచించింది.

**నేపాల్ నుంచి భారతీయులను తీసుకొస్తాం: రామ్మోహన్**

దిల్లీ: నేపాల్‌లో చిక్కుకుపోయిన భారతీయులను తీసుకొచ్చేందుకు ఎయిరిండియా, ఇండిగో కాఠ్‌మాండూకు అదనపు విమానాలను నడపనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఛార్జీలను అధికంగా మోపవద్దని ఆయా సంస్థలను ఆదేశించామన్నారు.

# ఇష్టమొచ్చినట్లు ఎఫ్‌ఐఆర్‌లా?

-మొదటిపేజీ తరువాయి

హైకోర్టులు జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘిస్తారా? అని ప్రశ్నించింది.
కేసులు నమోదు చేసే ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సూచనలు తీసుకోవాలని సూచించింది. కేసు నమోదుకు ముందే ప్రాథమిక దర్యాప్తు చేయాలన్న కనీస విధిని మరిచిపోవద్దని హెచ్చరించింది. బీఆర్ఎస్ పార్టీ పెట్టిన సోషల్ మీడియా పోస్టులను రీ పోస్టు చేసిన దుర్గం శశిధర్‌గౌడ్ అలియాస్ నల్లబాలుపై పోలీసులు నమోదు చేసిన కేసులను కొట్టివేస్తూ బుధవారం తీర్పునిచ్చింది.

**కేసు పూర్వాపరాలు..**

సోషల్ మీడియా (ఎక్స్)లో కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నల్లబాలుపై పోలీసులు మూడు ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేశారు. 'నో విజన్.. నో మిషన్, ఓన్లీ ట్వంటీ పర్సంట్..', 'రాష్ట్రానికి తెగులు%–%కాంగ్రెస్ కీడు', 'సీఎం రేవంత్‌రెడ్డిది 20 పర్సంట్ కమీషన్ పాలన', 'ప్రభుత్వానికి విజన్ లేదు%–%మిషరీన్ లేదు..' వంటి పోస్టులకు సంబంధించి ఈ మూడు కేసులు పెట్టారు. నల్ల బాలును అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆయన 20 రోజుల పాటు జైల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో రామగుండం, కరీంనగర్, గోదావరిఖని%–%1 పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ నల్ల బాలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ తుకారాంజీ విచారణ చేపట్టారు.

**రాజకీయ విమర్శలపై కేసులా?: పిటిషనర్ తరపు న్యాయవాది**

పిటిషనర్ తరపున న్యాయవాది టీవీ రమణరావు వాదనలు వినిపించారు. 'నల్ల బాలువి క్రిమినల్ చర్యలు కావు. రాజకీయ విమర్శలు. దీనికే హింస, దురుద్దేశం, అల్లర్లు సృష్టించే పోస్టులంటూ రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టించింది. పోలీసులు బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టంలోని సెక్షన్లు 192, 352, 353 కింద కేసులు నమోదు చేయడం చెల్లదు. ఒకవేళ పిటిషనర్ పెట్టిన పోస్టులతో కీర్తి ప్రతిష్టలు దెబ్బతిన్నాయంటే నేరుగా సీఎం లేదా ఆయన పార్టీ ఫిర్యాదు చేయాలి తప్ప ఇతరులు కాదు.
థర్డ్ పార్టీ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేయడం చట్ట విరుద్ధం..' అని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'నల్ల బాలు ఇలాంటి ఇతర కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నారు. కావాలని సీఎంను కించపరుస్తూ, ప్రజల్లో సీఎంపై ఆగ్రహం కలిగించేలా పోస్టులు పెట్టారు. కేసుల విచారణను కొనసాగించాలి..' అని కోరారు.



**కేసుల కొట్టివేత..పోలీసులకు సూచనలు**

వాదనల అనంతరం నల్ల బాలుపై రామగుండం సీసీపీఎస్, కరీంనగర్ సీసీపీఎస్, రామగుండం జీడీకే%–%1 స్టేషన్లలో నమోదైన కేసులను న్యాయమూర్తి కొట్టేశారు. ఈ సందర్భంగానే పోలీసుల తీరును ఆయన ప్రశ్నించారు. పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.
పరువు నష్టం కేసులు నమోదు చేసే ముందు ఫిర్యాదుదారుడు చట్టపరంగా బాధిత వ్యక్తేనా?.. అనేది పోలీసులు ధ్రువీకరించుకోవాలి.
కాగ్నిజబుల్ (అరెస్టు చేయదగిన) నేరాల్లో తప్ప ఇతర కేసుల్లో సంబంధం లేని మూడో వ్యక్తి వచ్చి ఫిర్యాదు చేస్తే అది చెల్లదు.
కాగ్నిజబుల్ కేసుల విషయంలో వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకుండా ప్రాథమికంగా ఆధారాలు ఉన్నాయో.. లేదో దర్యాప్తు చేయాలి.
హింస, ద్వేషం, ప్రజల్లో అశాంతిని ప్రేరేపించడానికి సంబంధించి ప్రాథమిక అంశాలు లేనట్లయితే.. ప్రజా శాంతికి ముప్పు, దేశద్రోహం వంటి కేసులను నమోదు చేయవద్దు.
కేదార్‌నాథ్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసు, శ్రేయ సింఘాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు పేర్కొన్న సూత్రాలను పాటించాలి
కఠినమైన, అభ్యంతరకరమైన, విమర్శనాత్మక రాజకీయ ప్రసంగానికి సంబంధించిన కేసులను పోలీసులు యాంత్రికంగా నమోదు చేయవద్దు.
ప్రసంగం హింసను ప్రేరేపించేలా లేదా ప్రజా శాంతికి తక్షణ ముప్పుగా ఉన్నప్పుడు మాత్రమే క్రిమినల్ చట్టాన్ని ప్రయోగించాలి.
రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) కింద.. రాజకీయ విమర్శకు రక్షణ ఉంది.
పరువు నష్టం అనేది నాన్ కాగ్నిజబుల్ నేరంగా పరిగణించినప్పుడు పోలీసులు నేరుగా క్రిమినల్ కేసు నమోదు చేయలేరు.
ఫిర్యాదుదారుడిని మెజిస్ట్రేట్‌ను సంప్రదించమని చెప్పాలి. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 174(2) కింద మేజిస్ట్రేట్ ఆదేశం మేరకు మాత్రమే పోలీసు చర్య తీసుకోవాలి.
ఇష్టారాజ్యంగా, ఆటోమెటిక్‌గా, మెకానికల్‌గా అరెస్టులు అనుమతించబడవు.
అర్నేశ్‌కుమార్ వర్సెస్ బిహార్ రాష్ట్రం కేసులో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను విధిగా పాటించాల్సిందే.
ఫిర్యాదు అనవరమైనది, రాజకీయ ప్రేరేపితం అని తేలితే.. దర్యాప్తునకు తగిన కారణాలు లేవంటూ బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 176(1) కింద పోలీసులు దాన్ని మూసివేయాలి.

**చెంపపెట్టు లాంటి తీర్పు: కేటీఆర్**

'బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకు శశిధర్ గౌడ్‌పై అక్రమ కేసులు నమోదు చేయించిన ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది. సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పేరుతో ప్రభుత్వాలు అడ్డగోలుగా కేసులు పెడుతున్నాయి. గత 21 నెలలుగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలపై రాజకీయ ప్రేరేపితమైన కేసులు పెట్టి కాంగ్రెస్ వేధిస్తోంది. ఈ వేధింపులు ఇకనైనా ఆపి.. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముందుకు నడవాలి. బీఆర్ఎస్ పార్టీ తన కార్యకర్తలకు, కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పోరాడుతున్న వారికి ఎప్పుడూ అండగా ఉంటుంది..' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

## సాదాబైనామాలకు మోక్షం

-మొదటిపేజీ తరువాయి

సాదాబైనామా పత్రాలను క్రమబద్ధీకరించనున్నట్లు పేర్కొంది. 2024 జూన్ 2కి ముందు భూమి తమ సాగులోనే ఉన్నట్టు సాదాబైనామా పత్రం కలిగిన, పట్టాదారు పాసుపుస్తకం ఆధారంగా దరఖాస్తు చేసుకున్న చిన్న, సన్నకారు రైతులు క్రమబద్ధీకరణకు అర్హులని వివరించింది. కనీసం 12 ఏళ్లకు పైగా భూమిని అధీనంలో ఉంచుకున్నవారి దరఖాస్తులను క్రమబద్ధీకరిస్తామని తెలిపింది. దీని ప్రకారం రాష్ట్రంలో 9.80 లక్షల దరఖాస్తులకు మోక్షం లభించే అవకాశం ఉంది.

**గత చట్టంతో న్యాయ వివాదం...**

రాష్ట్రంలోని పట్టణాలు మినహా ఇతర చోట్ల 2014 జూన్ 2వ తేదీకి ముందు జరిగిన సాదాబైనామాలను 2016లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. 2020లో మరోమారు దరఖాస్తులను ఆహ్వానించింది. అయితే, ఆర్వోఆర్–1971కి సవరణతో 2020 అక్టోబరు 29న తీసుకొచ్చిన ఆర్వోఆర్–2020 చట్టంలో క్రమబద్ధీకరణకు సెక్షన్లు చేర్చలేదు. పైగా 2020 చట్టానికి ముందు, ఆ తరువాత దరఖాస్తులను స్వీకరించడం న్యాయ వివాదానికి దారితీసింది. 1971 చట్టం అమల్లో ఉన్నప్పుడు తీసుకున్న దరఖాస్తులనే పరిగణనలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. క్రమబద్ధీకరణను న్యాయస్థానం నిలిపివేసింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలనుకున్నా ప్రక్రియ మొత్తం నిలిచిపోయింది. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేపడతామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఆ తరువాత పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. న్యాయ వివాద పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సాదాబైనామా రైతులకు 13–బీ ప్రొసీడింగ్స్ జారీ చేయడానికి హైకోర్టు ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజా నోటిఫికేషన్ జారీ చేసింది.

**విచారణ అధికారిగా ఆర్డీవో...**

ఆర్వోఆర్–2020 స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోఆర్–2025 భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్–6 ద్వారా సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. విచారణ అధికారిగా ఆర్డీవోకు బాధ్యతలు అప్పగించింది. ఒకవేళ ప్రభుత్వం కొత్తగా దరఖాస్తులు స్వీకరించాలనుకుంటే దరఖాస్తు చేసుకున్న నాటి స్టాంపు డ్యూటీ మాత్రమే వసూలు చేయాలని చట్టం సూచిస్తోంది. క్రమబద్ధీకరణ పూర్తయితే రైతులకు భూములపై యాజమాన్య హక్కులు లభించి, కొత్త పట్టా పాసుపుస్తకాలు జారీ కావడంతో పాటు రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుంది.

## రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ: కేటీఆర్

హైదరాబాద్

సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెడుతున్న తీరుకు హైకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "అక్రమ కేసులు పెట్టడం చెల్లదంటూ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పనిచేయాలని చెప్పింది. సోషల్ మీడియా కార్యకర్తలను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఇదొక హెచ్చరిక. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినందుకు కేసులు పెడతామంటే చెల్లదని స్పష్టమైంది. హైకోర్టు తీర్పును భారత రాష్ట్ర సమితి పక్షాన స్వాగతిస్తున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అణచివేత కార్యక్రమాలను పక్కనబెట్టాలి. కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పోరాడుతున్నవారికి భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని కేటీఆర్ తెలిపారు.

## కొనసాగుతున్న యూరియా కష్టాలు

రాష్ట్రంలో రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్క బస్తా యూరియా దొరికినా మహాభాగ్యం అనుకుంటూ రాత్రి, పగలు క్యూలైన్లలో అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. కొన్నిచోట్ల ఓపిక నశించి ఆందోళనలకు దిగుతున్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలోని రైతు వేదిక ఎదుట బుధవారం యూరియా టోకెన్ల కోసం రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొందరు రైతు వేదికలోకి చొచ్చుకెళ్లి ఫర్నిచర్ ధ్వంసం చేశారు.హనుమకొండ జిల్లా పరకాలలో టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణీ చేయకపోవడంతో వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముఖరా(కె)లో రైతులు బుధవారం యూరియా కోసం భిక్షాటన చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో బుధవారం సాయంత్రం రైతు సాయిల్ల రాజమల్లు యూరియా బస్తా కోసం లైన్‌లో నిలబడి సొమ్మసిల్లి పడిపోయాడు. తోటి రైతులు వెంటనే రాజమల్లును ఆసుపత్రికి తరలించారు. కాగా, మంచిర్యాల జిల్లా దండేపల్లి నెల్కి వెంకటాపూర్ పీఏసీఎస్ వద్ద రైతులకు కుర్చీలు వేసి కూర్చోబెట్టి యూరియా పంపిణీ చేశారు. రెండో విడతలో పంటకు యూరియా ఎంత మోతాదులో వేయాలనే దానిపై అధికారులు అవగాహన కూడా కల్పించారు.

**యూరియా బారులు**

సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్‌లోని మన గ్రోమోర్ కేంద్రం వద్ద సుమారు 400 ఫీట్ల వరకు రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులు లైన్‌లో ఉంచి నిరీక్షించారు. ఈ కేంద్రానికి 666 బస్తాల యూరియా రాగా ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు.

## జెన్‌కోకు జీఎస్టీ షాక్

హైదరాబాద్




విద్యుత్ వినియోగదారులకు జీఎస్టీ షాక్ తగలబోతోంది. వస్తు సేవల పన్నుకు సంబంధించి కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయం విద్యుత్ ఉత్పత్తి సంస్థలపై ప్రభావం చూపుతోంది. జెన్‌కో వాడే బొగ్గు ప్రస్తుతం 5 శాతం జీఎస్టీ పరిధిలో ఉంది. కొత్త శ్లాబులు అమలులోకి వస్తే ఇది 18 శాతానికి పెరుగుతుంది. అదనంగా 13 శాతం భారం పడుతుంది. దీనివల్ల ప్రతి టన్ను బొగ్గుపై అదనంగా రూ.630 భారం పడే అవకాశం ఉంది. ప్రభుత్వ రంగ సంస్థ జెన్‌కో కాకుండా, పలు ప్రైవేటు సంస్థలతో విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఇవి కూడా దేశీయ, విదేశీ బొగ్గును కొనుగోలు చేస్తున్నాయి. వీటిపై పడే జీఎస్టీ భారాన్ని విద్యుత్ వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. పెరిగే భారం ఎంత అనేది అధికారులు లెక్కగట్టాల్సి ఉంది. ఈ మొత్తానికి చార్జీలు పెంచుకునేందుకు విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) అనుమతి తీసుకోవాలి. ఆ తర్వాత పెరిగిన బొగ్గు విలువను వార్షిక ఆదాయ, అవసర నివేదికలో పొందుపరుస్తారు. దీన్ని ఈఆర్సీ ఆమోదించిన తర్వాత వచ్చే ఏడాది కొత్త టారిఫ్‌లలో విద్యుత్ బిల్లుల రూపంలో ప్రజలపై భారం పడే అవకాశం ఉంది.

**భారం రూ.300 కోట్లపైనే..!**

టీజీ జెన్‌కో ప్లాంట్లకు ఏడాదికి 29 మిలియన్ టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. అయితే, పవన, సౌర విద్యుత్‌తోపాటు, బహిరంగ మార్కెట్లో చౌకగా విద్యుత్ లభిస్తుండటంతో విద్యుత్ సంస్థలు వాటిని కొనుగోలు చేస్తున్నాయి. దీంతో జెన్‌కో ప్లాంట్లను బ్యాక్ డౌన్ చేస్తున్నారు. ఏడాది పొడవున గరిష్టంగా 65%ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)తో పనిచేస్తున్నాయి. దీంతో ఏటా 15 మిలియన్ టన్నుల వరకు బొగ్గు అవసరం ఉంటోంది. ప్రతి టన్ను బొగ్గును సింగరేణి నుంచి సగటున రూ.5 వేల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. జీఎస్టీ పెరగడం వల్ల అదనంగా టన్నుకు రూ.630 చెల్లించాలి. 15 మిలియన్ టన్నులకు రూ.945 కోట్ల వరకు భారం పడుతుంది. అయితే, బొగ్గుపై కొంత రాయితీ ఇవ్వాలన్నది కేంద్రం నిర్ణయం. ఇది తీసివేసినా ఏడాదికి రూ.300 కోట్ల పైనే భారం పడొచ్చని అంచనా వేస్తున్నారు. పీపీఏలున్న ప్రైవేటు సంస్థలపై పడే జీఎస్టీ భారం మరో రూ.125 కోట్లు ఉండొచ్చని అంచనా. మొత్తంగా రూ.425 కోట్ల మేర భారం ఉండొచ్చని చెబుతున్నారు.

# మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం



దిల్లీ

భారత రాజ్యాంగాన్ని ఎంతో ముందు చూపుతో మన పెద్దలు రూపొందించారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్.గవాయ్ పేర్కొన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రాభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతోందని అభిప్రాయపడ్డారు. మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నామని ఆయన తెలిపారు. పొరుగు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లలోని రాజకీయ సంక్షోభాలను ఉటంకిస్తూ జస్టిస్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో తనకు, గవర్నర్లకు న్యాయస్థానం గడువు నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు. విచారణ క్రమంలో భారత రాజ్యాంగాన్ని ప్రస్తావించిన జస్టిస్ బి.ఆర్.గవాయ్.. ప్రజాప్రాముఖ్యం కలిగిన లేదా ప్రజలను ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై సుప్రీంకోర్టు సలహా కోరే హక్కు రాష్ట్రపతికి ఉందన్నారు. 'పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్‌లో పరిస్థితిని గమనించండి' అని వ్యాఖ్యానించారు. 'అవును.. బంగ్లాదేశ్‌లోనూ రాజకీయ అస్థిరత్వం నెలకొంది' అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందించారు.

**90% బిల్లులకు నెలలోపే ఆమోదం: తుషార్ మెహతా**

శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులను నిలిపి ఉంచే విషయంలో గవర్నర్ల అధికారాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించారు. దేశంలో అటువంటి కేసులు తక్కువే ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే అన్ని బిల్లుల్లో గవర్నర్లు 90 శాతానికి పైగా నెలలోపే సమ్మతి తెలుపుతారని చెప్పారు. 1970 నుంచి 2025 వరకు తమిళనాడుకు చెందిన ఏడు బిల్లులు సహా 20 బిల్లులు మాత్రమే రిజర్వులో ఉన్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఈ గణాంకాల వెల్లడికి అనుమతించలేమని ధర్మాసనం పేర్కొంది. ఇవే తరహా గణాంకాలను ప్రతివాదులు తెలుపబోగా అభ్యంతరం తెలిపిన విషయాన్ని గుర్తు చేసింది. రాజ్యాంగపరమైన అంశాలపైనే దృష్టి సారిద్దామని తెలిపింది. శాసనాల నిర్మాణంలో గవర్నర్‌కు ఓటింగ్ అధికారం లేకపోయినప్పటికీ ఆయన సమ్మతి తెలిపితేనే బిల్లు చట్టమవుతుందని తుషార్ మెహతా పేర్కొన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ల హోదాలు అలంకార ప్రాయమైనవేనని, మంత్రి మండలి సిఫార్సులకు వారు ఆమోదం తెలపాల్సిందేనన్న ఇండియా కూటమి పార్టీల పాలిత రాష్ట్రాల వాదనలను ఆయన తోసిపుచ్చారు. బిల్లులపై గవర్నర్ల చర్యలు న్యాయసమీక్షకు లోబడి ఉండవని చెప్పారు.

# క్లిష్ట పరిస్థితిలో దేశం!



"దేశం ఇప్పుడు క్లిష్ట పరిస్థితుల్లో ఉంది" నూటొక్క జిల్లాల అందగాడిగా పేరొందిన సినీ నటుడు, దివంగత నూతన్‌ప్రసాద్ ఒకానొక సినిమాలో చెప్పిన డైలాగ్ ఇది. నిజజీవితంలో ఇలాంటి డైలాగులు వినడం కష్టమే కానీ.. ప్రస్తుతం దేశం క్లిష్ట పరిస్థితుల్లోనే ఉందని చెప్పక తప్పదు. ఊహూ.. మనం మాట్లాడుకుంటున్నది రాజకీయాల గురించి కానే కాదు. పాక్‌తో యుద్ధం.. లేదా అమెరికాతో టారిఫ్‌ల విషయం అంతకంటే కాదు. దీనికంటే కొంచెం సీరియస్ విషయం. దేశం భవిష్యత్తును నిర్ణయించేది కూడా. ఏమిటంటారా.. తాజా గణాంకాల ప్రకారం మన సంతానోత్పత్తి రేటు తగ్గుతోంది! జనాభా తగ్గితే మంచిదే కదా అంటున్నారా? నిజమే కానీ.. అన్నివేళలా కాదు. ఎందుకంటే.. సంతానోత్పత్తి రేటు తగ్గుతూనే ఉంటే.. దేశం ముసలిదైపోతుంది. వృద్ధుల వైద్యావసరాలు తీర్చడం కష్టమవుతుంది. ఇది కాస్తా ప్రభుత్వాలపై మరింత ఆర్థిక భారాన్ని మోపుతుంది. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని పోస్టులు గమనిస్తే మీకీ విషయం అర్థమైపోతుంది. "మా దేశం రండి. ఉచితంగా ఇల్లిస్తాం. ఉద్యోగం వెతుక్కునేంతవరకూ నెలవారీ భృతి కూడా ఇస్తాం" అంటూ కొన్ని యూరోపియన్ దేశాలు ఊరిస్తున్నాయి. ఆయా దేశాల్లో సంతానోత్పత్తి రేటు దశాబ్దాలుగా తగ్గిపోతూండటం వల్ల వచ్చిన సమస్య ఇది. ఇంతకీ మన దేశంలో పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉంది? ఒక్కసారి పరిశీలిద్దాం.. 1950లలో దేశ సగటు సంతానోత్పత్తి రేటు 6.18. అంటే పిల్లల్ని కనగలిగే వయసులో ఉన్న ఒక్కో మహిళ కనీసం ఆరుగురికి జన్మనిచ్చేదన్నమాట. నిజమే మరి.. మన తాత ముత్తాతల కుటుంబాలు చాలా పెద్దవిగానే ఉండేవి. ఉమ్మడి కుటుంబాలు... బోలెడంత మంది చిన్నాన్నలు, అత్తమ్మలు, మేనమామలు ఉండేవారు. అయితే.. దేశ అవసరాల కోసం అనండి.. ఇంకో కారణం చేతనైనా కానివ్వండి ఈ సంతానోత్పత్తి రేటు క్రమేపీ తగ్గుతూ వచ్చింది. 2018లో 2.2 గా ఉన్న సంతానోత్పత్తి రేటు 2021 నాటికి 1.9కి పడిపోయింది.

ఏ దేశంలోనైనా జనాభా క్రమేపీ పెరుగుతూ ఉండాలంటే సంతానోత్పత్తి రేటు 2.1 లేదా అంతకంటే ఎక్కువగా ఉండాలి. ఇంకోలా చెప్పాలంటే చనిపోయే వారికంటే పుట్టే వారు ఎక్కువగా ఉండాలంటే ఒక్కో మహిళ 2.1 మందిని కనాలన్నమాట. తాజాగా అంటే 2023ను బేస్ సంవత్సరంగా పరిగణించి చేసిన సర్వే ప్రకారం కూడా దేశ సంతానోత్పత్తి రేటు 1.9కి మించడం లేదు. అంటే... ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్‌కు ఉన్న రికార్డు చెరిగిపోనుందన్నమాట. ఎప్పుడన్నదే ప్రశ్న. ప్రస్తుత దేశ జనాభా కూర్పు ఎలా ఉందంటే.. పద్నాలుగేళ్ల లోపువారు 24 శాతం మంది ఉంటే పనిచేసే స్థితిలో ఉన్న వారు (15 – 64) వారు 68 శాతం మంది ఉన్నారు. మిగిలిన ఏడు శాతం మంది 65 ఏళ్లపైబడ్డ వృద్ధులు!

**అయితే ఏంటి?**

2050 నాటికి దేశంలో 65 ఏళ్లపైబడ్డ వారు మొత్తం జనాభాలో 20 శాతానికి చేరుకుంటారని అంచనా. అంటే.. సుమారు 19 కోట్ల మంది పని చేసే స్థితిలో ఉండరు. వీరందని పోషణ భారం ఇతరులపై పడనుంది. వృద్ధుల ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వాలు మరింత ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వస్తుంది. జర్మనీ, ఇటలీ, స్పెయిన్ వంటి దేశాల్లో ప్రస్తుతం ఇదే పరిస్థితి. ఫలితంగా ఆయా దేశాల గ్రామీణ ప్రాంతాలు దాదాపుగా నిర్మానుష్యమైపోయాయి. యువత ఉపాధివేటలో నగరాలకు మళ్లిపోవడం దీనికి కారణం. మన పల్లెల్లోనూ ఇదే పరిస్థితి. యూరోపియన్ దేశాల మాదిరిగా వృద్ధాప్య సంక్షోభం ఎదుర్కోకుండా ఉండాలంటే మౌలిక సదుపాయాలు (వృద్ధుల కోసం ప్రత్యేక ఆసుపత్రులు, ప్రభుత్వ పథకాలు వంటివి)పై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలి. అలాగే ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలి. ఇందుకు తగినట్టుగా విధానాలు మార్చాలి. పిల్లల పెంపకం ఒక భారం కాకుండా ఉండేలా తగిన ఆర్థిక సంస్కరణలు తీసుకురావాలి.

# మేమిద్దరం మాట్లాడుకుంటాం

దిల్లీ, వాషింగ్టన్

అదనపు సుంకాల మోతతో సంబంధాలు దెబ్బతిన్నవేళ మళ్లీ సుహృద్భావ వాతావరణం చిగురించే సంకేతాలు భారత్, అమెరికాల నోట వెలువడ్డాయి. కలిసి పనిచేయాలని అనుకుంటున్నట్లు రెండు దేశాల సారథులు సామాజిక మాధ్యమాల వేదికగా చెప్పారు. 'నాకెంతో మంచి మిత్రుడైన భారత ప్రధాని నరేంద్ర మోదీతో రాబోయే వారాల్లో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నాను' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. అడ్డంకుల్ని అధిగమించుకుని ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఇరుపక్షాలూ చర్చలు కొనసాగిస్తున్నాయని ప్రకటించడానికి తానెంతో సంతోషిస్తున్నానని చెప్పారు. రెండు గొప్పదేశాల మధ్య విజయవంతమైన ఒప్పందం కుదరడంలో ఎలాంటి ఇబ్బంది ఉండబోదనేది తన నిశ్చితాభిప్రాయమని పేర్కొన్నారు.

**సహజ భాగస్వాములమన్న భారత్**

వాణిజ్య ఒప్పందంపై ఉభయపక్షాల కృషి కొనసాగుతోందని, అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడేందుకు తాను కూడా ఎదురుచూస్తున్నానని మోదీ 'ఎక్స్' ద్వారా బదులిచ్చారు. "భారత్–అమెరికా సన్నిహిత మిత్రదేశాలు. సహజ భాగస్వాములు. రెండు దేశాల భాగస్వామ్యానికి అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని వినియోగించుకునేందుకు వీలుగా వాణిజ్య చర్చలు జరుగుతాయని నాకు నమ్మకం ఉంది. చర్చల్ని సత్వరం ముగించేందుకు మా బృందాలు పనిచేస్తున్నాయి. ఇరు దేశాల ప్రజలకు ఉజ్వలమైన, మరింత సుసంపన్నమైన భవితవ్యం ఉండేలా చూసేందుకు మేం కలిసి పనిచేస్తాం" అని వివరించారు. మోదీ వ్యాఖ్యల్ని ట్రంప్ తన ఖాతాద్వారా తిరిగి పంచుకున్నారు. ఇరువురు నేతలు సానుకూలంగా మాట్లాడటం గత నాలుగు రోజుల్లో ఇది రెండోసారి. భారత నౌకాదళ అవసరాల కోసం మరో విడత పి-8ఐ గస్తీ విమానాల కొనుగోలుకు సంబంధించి తుది అంశాల ఖరారుకు అమెరికా నుంచి ఉన్నతస్థాయి బృందం త్వరలో భారత్‌ను సందర్శించనుందనే సంకేతాలు ఉభయపక్షాల నుంచి వెలువడ్డాయి.

భారత్‌పై టారిఫ్ వేయాలని ఈయూకు డిమాండ్! రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు చైనా, భారత్‌లపై 100% టారిఫ్ వడ్డించాల్సిందిగా ఐరోపా సమాఖ్య (ఈయూ)ను ట్రంప్ డిమాండ్ చేశారని 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రిక కథనం వెలువరించింది. అమెరికా, ఈయూ సీనియర్ అధికారులు మంగళవారం వాషింగ్టన్లో ఒక సమావేశంలో ఉన్నప్పుడు అసాధారణ రీతిలో నేరుగా అక్కడికే ఫోన్‌చేసి ఈ విషయం చెప్పారని వెల్లడించింది. దీనిపై అమెరికా, ఈయూ స్పందించలేదు.

## బ్యాటరీతో పనిచేసే గూడ్స్ క్యారియర్ ముషాక్ తయారీకి ఆమోదం పొందిన మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్




హైదరాబాద్

విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ వ్యాపారంలో నిమగ్నమైన ఈవీ పరిశ్రమలో ప్రముఖ సంస్థ, మెర్క్యూరీ ఈవీ టెక్ లిమిటెడ్, బ్యాటరీతో పనిచేసే 4 డబ్ల్యూ గూడ్స్ క్యారియర్, ఎన్1 ముషాక్ ఈవీ తయారీకి ఆమోదం పొందినట్లు ప్రకటించింది. ముషాక్ ఈవీ అన్‌బ్రేకబుల్ బాడీని కలిగి, మన్నిక, భద్రతను నిర్ధారిస్తుంది. %ఎ%ఇది పూర్తిగా భారతదేశంలోనే తయారు చేయబడింది. స్థానిక పరిశ్రమలకు మద్దతు ఇస్తుంది. ఇంకా, ఇది రాబోయే ప్రభుత్వ సబ్సిడీకి అర్హత కలిగి ఉంటుంది. ఇది ప్రభుత్వం నుండి రాబోయే సబ్సిడీలకు అర్హత పొందుతుంది. ఇటీవల, కంపెనీని గుజరాత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో కొరియా స్మార్ట్ ఇ-మొబిలిటీ అసోసియేషన్ ప్రతినిధి బృందంతో సమావేశానికి ఆహ్వానించారు. ముందుగా, కంపెనీ భావ్‌నగర్‌లో కొత్త ఎలక్ట్రిక్ వాహన షోరూమ్‌ను ప్రారంభించారు. వినూత్నమైన, అధునాతనమైన మేక్-ఇన్-ఇండియా ఎలక్ట్రిక్ మొబిలిటీ సొల్యూషన్స్ తో బాధ్యతాయుతమైన, హరిత రవాణా ప్రయాణాన్ని కొనసాగించడం కంపెనీ లక్ష్యం. క్లీన్ ఎనర్జీ ప్రత్యామ్నాయం వైపు మార్కెట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి దేశవ్యాప్తంగా అన్నీ కలిసిన సేవ, ఛార్జింగ్ స్టేషన్‌లను అందించాలని ఇది కోరుకుంటుంది. దాని అత్యంత అధునాతన పరిశోధన, అభివృద్ధి కేంద్రంతో, కంపెనీ కొత్త, వినూత్నమైన, సరసమైన, శక్తి సమర్థవంతమైన ఎలక్ట్రిక్ వాహనాలు, దాని భాగాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఒకే ఒక్కడు.. మోదీ

"అల్లుడు సీజన్‌లాంటోడు.. వస్తాడు పోతాడు! మనవడు.. చెట్టు.. వస్తే పాతుకుపోతాడు" ...అని ఓ హిట్ సినిమాలో పాపులర్ డైలాగ్ ఉంది! 2014లో భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టిన నరేంద్ర మోదీ కూడా అలాగే పాతుకుపోయారు! ఈ పదకొండేళ్ల కాలంలో పలు దేశాల్లో ప్రభుత్వాధినేతలెందరో మారారు. కానీ.. మోదీ ప్రజాదరణ, పాలన అప్రతిహతంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే.. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధాని.. నరేంద్రమోదీ! పదకొండేళ్లుగా ఆయన పీఎంగా ఉన్నారు. ఈ పదకొండేళ్లలో నేపాల్‌లో 9 మంది ప్రధానులు మారారు. పాకిస్థాన్‌లో ఐదుగురు.. యూకేలో ఆరుగురు.. జపాన్‌లో ముగ్గురు ప్రధానమంత్రులు మారారు! అమెరికాలో నలుగురు అధ్యక్షులు, శ్రీలంక దేశాల్లో నలుగురు, ఫ్రాన్స్‌లో ఇద్దరు అధ్యక్షులు మారారు!! ఇన్నేళ్లయినా మోదీకి ప్రజాదరణ 70 శాతానికి పైగానే ఉంది" ...అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్టు వైరల్ అవుతోంది. లెక్కలు తీస్తే... ఆ పోస్టులో చెప్పిన ప్రభుత్వాల మార్పిడి లెక్కలు కరెక్టేగానీ మోదీలాగానే ఒకే వ్యక్తి ఒకసారికి మించి ప్రధాని/అధ్యక్షుడు అయిన సందర్భాలున్నాయి. ఉదాహరణకు నేపాల్‌నే తీసుకుంటే.. 2014 నుంచి ఇప్పటిదాకా 9సార్లు ప్రభుత్వాలు మారాయి. కానీ.. ఈ సమయంలో ప్రధానులుగా ఉన్నది నలుగురే. సుశీల్ కోయిరాలా (ఒకసారి), ప్రచండ (మూడుసార్లు), షేర్ బహదూర్ దేవ్‌బా (మూడుసార్లు), కేపీ శర్మ ఓలి (రెండుసార్లు) ప్రధానులుగా వ్యవహరించారు. పాకిస్థాన్‌లో.. నవాజ్ షరీఫ్, షాహిద్ ఖాన్ అబ్బాసీ, నసీరుల్ ముల్క్ (ఆపద్ధర్మ ప్రధాని), ఇమ్రాన్ ఖాన్, షెహబాజ్ షరీఫ్ (రెండుసార్లు), అన్వరుల్ హక్ కాకర్ (ఆపద్ధర్మ ప్రధాని) ఈ పదకొండేళ్లలో ప్రధానులుగా ఉన్నారు. వీరిలో ఆపద్ధర్మ ప్రధానులను కూడా కలుపుకొంటే ఏడుగురు ప్రధానులు మారారు. ఇక.. రవి అస్తమించని సామ్రాజ్యంగా ఒకప్పుడు వెలుగొందిన యూకేలో 2014 మే నుంచి ఆరుగురు ప్రధానులు మారారు. మోదీ ప్రధాని అయ్యేనాటికే బ్రిటన్ పీఎంగా ఉన్న డేవిడ్ కామెరాన్ 2015లో మరోసారి ఎన్నికయ్యారు. కానీ.. బ్రిటన్ ఈయూలో ఉండాలా వద్దా అనే అంశంపై నిర్వహించిన రిఫరెండంలో ప్రజాభిప్రాయం తన అభిప్రాయానికి వ్యతిరేకంగా రావడంతో 2016 జూలైలో రాజీనామా చేశారు. ఆ తర్వాత వరుసగా థెరెసా మే, బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్, రిషి శునాక్, కీర్ స్టార్మర్.. ఆ దేశ ప్రధానులయ్యారు. జపాన్‌లో షింజో అబే, యోషిహిడే సుగా, ఫ్యుమియో కిషిడా, షిగేరు ఇషిబా ప్రధాని పదవిని అధిష్ఠించారు. అమెరికాలో.. బరాక్ ఒబామా, ట్రంప్ (రెండుసార్లు), జో బైడెన్ అధ్యక్షులయ్యారు. లెక్కకు ముగ్గురేగానీ.. ప్రభుత్వాలు నాలుగు మారినట్టు. శ్రీలంకలోనూ మహింద రాజపక్స, మైత్రీపాల సిరిసేన, గొటబాయ రాజపక్స, రణిల్ విక్రమసింఘే, అనురకుమార దిసనాయకె.. ఇలా ఐదుగురు అధ్యక్షులు మారారు. ఇక.. సోషల్ మీడియా పోస్టులో వైరల్ అవుతున్నట్టు మోదీ ప్రజాదరణ ఇప్పటికీ 70న ఉందా అంటే.. అమెరికాకు చెందిన బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' ఈ ఏడాది జూలైలో నిర్వహించిన 'మోస్ట్ పాపులర్ లీడర్ ఇన్ ద వరల్డ్' సర్వేలో 75న అప్రూవల్ రేటింగ్‌తో మోదీ అగ్రస్థానంలో నిలిచారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ

న్యూఢిల్లీ/రాయ్‌బరేలీ



ఉపరాష్ట్రపతి ఎన్నికలో కూడా ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 'ఇండీ' కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంపై బుధవారం రాయ్‌బరేలీలో ఓ ఆంగ్ల చానల్ ప్రతినిధి ఆయన్ను ప్రశ్నించగా.. బీజేపీ దేశవ్యాప్తంగా ఓట్లు దొంగిలిస్తోందని ఆయన బదులిచ్చారు. ఓట్ల దొంగ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. మరోవైపు, ఉపరాష్ట్రపతి ఎన్నికలో 'ఇండీ' కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి అనుకున్నదాని కంటే తక్కువ ఓట్లు రావడంపై కాంగ్రెస్ అసంతృప్తిగా ఉంది. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఉద్ధవ్ శివసేన, డీఎంకే ఎంపీల్లో కొందరు క్రాస్‌ఓటింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై విచారణ జరపాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మహారాష్ట్ర నుంచి 7 ఓట్లు ఎన్డీఏకి క్రాస్ అయినట్లు సమాచారం. కాంగ్రెస్ నుంచి నలుగురు, ఉద్ధవ్ సేన నుంచి ముగ్గురు రాధాకృష్ణన్‌కు ఓటేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన తమిళనాడువాసి కావడంతో.. కొందరు డీఎంకే సభ్యులు కూడా ఆయనకు ఓటేసి ఉంటారని తెలుస్తోంది.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40 వర్ధంతి

**గట్టుప్పల్ ప్రభాతసూర్య 10** నల్లగొండ జిల్లా, గట్టుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40 వర్ధంతి వేడుకను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ పాల్గొని ప్రాముఖ్యతను తెలిపారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ పోరాటాన్ని గొప్ప స్ఫూర్తిగా వివరించారు. తెలంగాణ రైతాంగ విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పోరాటంలో, విసునూరు రామచంద్రారెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ ముందుంచి పోరాడి, తెలుగు దేశానికి వెలుగు ఇచ్చిన స్ఫూర్తిదాయక పోరాటయోధురాలని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ట్రిబుల్ ఆర్ పేరుతో రైతుల భూములను లాక్కోవాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుష విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని మరింతగా పెంచి, రైతులకు న్యాయం కలుగుతూనే పోరాటం కొనసాగించాలని హెూంకారంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న సిపిఎం నాయకులు కర్నాటి సుధాకర్ అచ్చిని శ్రీనివాస్ వల్లూరి శ్రీశైలం బండ లింగయ్య కర్నాటి వెంకటేశం పెదగాని నరసింహ



## పీజీ ఎంట్రెన్స్ పరీక్షలో సత్తా చాటిన వందన



**మర్రిగూడ సెప్టెంబర్ 10 (ప్రభాత సూర్య)** రాష్ట్రంలో గత నెలలో పీజీ ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించారు. సోమవారం విడుదలైన పీజీ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలలో మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన,ఎన్జీ కళాశాల విద్యార్థి గుండెపూరి వందన భౌతిక శాస్త్ర విభాగంలో (31 వ) ర్యాంకుతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన వందనను, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు. పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన తమ కూతురు వందన పట్ల తల్లిదండ్రులు గుండెపూరి శంకర్,అలివేలు సంతోషం వ్యక్తం చేశారు.

## నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ అగ్ర నేతలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 10( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం లో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి కప్పల నరసింహ కుటుంబాన్ని పరామర్శించి ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , ఎమ్మెల్సీ నెల్లికంటి కంటి సత్యం,సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి లు మాట్లాడుతూ నరసింహ ఆశయ సాధన ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నిబద్ధతకు మారుపేరు గొప్ప కమ్యూనిస్టు ను కోల్పోయామని మాట్లాడారు. యువజన సంఘం , గీత పనివారల సంఘం ప్రజా సంఘాలలో క్రియాశీలకంగా పనిచేసి శాఖ కార్యదర్శి స్థాయికి ఎదిగి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడు కప్పల నరసింహ అని మాట్లాడారు. ఆయన కలలు కన్న సమ సమాజ లక్ష్యం కోసం పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. నరసింహ కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పి అంజా చారి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ,రాష్ట్ర ఏ ఐ యస్ ఎఫ్ యూనివర్సిటీ నాయకుడు రెహమాన్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ,సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు మంచాల జంగయ్య, సైదులు, గ్రామ శాఖ నాయకులు బైకని రాజు, లోడే యాదయ్య, కొండూరి స్వామి, శనిగల జంగయ్య, సీనియర్ నాయకుడు లోడే సాయిలు, గీతా పనివారల సంఘం అధ్యక్షుడు నాతి కృష్ణయ్య, ఉషయ్య, ఏఐవైఎఫ్, నాయకులు నరసింహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 14వ తేదీన అనాజిపురం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయండి

సిపిఎం పిలుపు



**భువనగిరి, సెప్టెంబర్ 10( ప్రభాత సూర్య)** ఈనెల 14వ తేదీన అనాజిపురం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపు నిచ్చినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయాలని కోరుతూ గ్రామంలోని పార్టీ సభ్యులతో కలిసి " కరపత్రం " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అంజయ్య పాల్గొని మాట్లాడుతూ భువనగిరి మండల వ్యాప్తంగా ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పార్టీ సభ్యులకు అవగాహన కల్పించడానికి క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా మండలంలోని పలు గ్రామాలలో పేరుకపోయినా సాగునీరు, లింకు రోడ్లు, మురికి కాలువలతో పాటు, బస్వాపురం ప్రాజెక్టు పూర్తికి 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, సాగునీటి కాలువలు పూర్తి చేయాలని, మూసీ జల కాలుష్యం అరికట్టి గోదావరి జలాలు అందించాలని, చిన్నేరు వాగు పైన, నాగిరెడ్డిపల్లి జాతీయ రహదారి పైన, ఇంకా వివిధ గ్రామాల్లో ఉన్న కాలువలపైన బ్రిడ్జిల నిర్మాణం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి ఈ క్లాసులలో చర్చించి కర్తవ్యాలను రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ క్లాసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ బోధిస్తారని ఈ క్లాసులలో పార్టీ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ, అంజయ్య లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్, పార్టీ మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశ్, కడారి కృష్ణ , గ్రామ నాయకులు తోటకూరి మల్లేష్, బోల్లెపల్లి స్వామి, గంగదారి వెంకటేష్, గంగనబోయిన బాల్ నర్సింహ, చేకూరి రాజు, నానాపురం నాగయ్య, కడారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 10( ప్రభాత సూర్య ):** తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకనిక చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ వర్ధంతి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని వెంకటేశ్వర సహకార సంఘం సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాటస్ఫూర్తిని చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. బహుజన చైతన్యానికి మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన గొప్ప వ్యక్తి ఐలమ్మ అన్నారు.. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణ, రాచకొండ రమేష్ బాబు రజక సంఘం మాజీ అధ్యక్షులు ఉప్పల రాజయ్య, ఉప్పల ముత్యాలు, ఏపూరి శివయ్య, చిలక రాజు సత్తయ్య, ఏపూరి నరసింహ, ఉప్పల అద్విక్, అన్విక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి



**రాజపేట, సెప్టెంబర్ 10( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో 40 వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో సట్టు తిరుమలేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై అనిల్ కుమార్ ,అఖిలపక్ష నాయకులు, హాజరై తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ మహేందర్ గౌడ్,బీసీ నాయకులు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఐరిని నవీన్, బిజెపి నాయకులు సాధన బోయిన శంకర్, టిఆర్ఎస్ నాయకులు వీరేశం ఎర్రగోకుల జస్వంత్ గౌటీ లక్ష్మణ్ ఎన్ కేదారిగౌడ్ బిజెపి నాయకులు బీరయ్య సిపిఐ నాయకులు లింగం సిపిఎం రాధమ్మ రజక సంఘం నాయకులు ఐరేని పరశురాం సంగం కుమార్ వరిమడ్ల కనకయ్య పి లక్ష్మీనారాయణ ఎస్ భాస్కర్ స్వామి సాయి పి వంశీ బిక్షపతి మహేష్ బోలెన ప్రశాంత్ పి. కిషోర్ ఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి

చాకలి ఐలమ్మ త్యాగం చెరిగిపోని చరిత్ర

అందుకో ఐలమ్మ మా విప్లవ జోహార్లు

మర్రిగూడ సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య



**మర్రిగూడ ప్రభాతసూర్య10** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విశేషస్థానం పొందిన గొప్ప వీరనారి చాకలి ఐలమ్మ గారి 40 వర్ధంతి సందర్భంగా ఈరోజు మర్రిగూడ మండల బస్టాండ్ ఎదుట ఆమె విగ్రహానికి పూలమాలలు అర్పించి జోహార్లు అర్పించారు. సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటంలో ముందుండి రైతుల పక్షాన నిలిచిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి యువత ఉద్యమాలకు ముందుండాలని హృదయపూర్వకంగా పిలుపునిచ్చారు. జమీందారు వ్యవస్థలో గ్రామీణ రైతులు ఎన్నో బాధలు అనుభవించగా, చాకలి ఐలమ్మ వీరంగా ఎదిగిపోని వ్యవస్థను ఎదిరించి పేదల హక్కుల కోసం పోరాడారు. ఆమె తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగస్వామిగా, భూస్వాముల అక్రమ హక్కులను వ్యతిరేకించి సమాజ న్యాయం, సమానత్వం కోసం తీవ్రంగా పోరాటం చేశారు. ఎర్పుల యాదయ్య మాట్లాడుతూ, నిజాం పాలనలోని దోపిడీ, పీడనా వ్యతిరేకంగా కమ్యూనిస్టు యువధాన యోధులు అనేక త్యాగాలు చేకూర్చి ప్రజలతో చేరి పోరాడి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం, మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడడం ద్వారా చాకలి ఐలమ్మ నేతృత్వంలోని పోరాటానికి గొప్ప గుర్తింపునిచ్చారు. ఈ వేడుకలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు చాకలి ఐలమ్మ గొప్ప చరిత్రను గౌరవంగా స్మరించారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, సల్వోజు రామలింగాచారి, ఏరుకొండ రాఘువేంద్ర, యాచారం రమేష్, వెంకటయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా దబ్బటి శేఖర్

-సమాచార హక్కు రక్షణ చట్టం 2025 యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా రెండవసారి నియామకం...



**-చౌటుప్పల్.సెప్టెంబర్ 10. ప్రభాత సూర్య :** సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా 2వ సారి తాను నియామకమైనట్లు దబ్బుటి శేఖర్ పత్రిక ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2020 సంవత్సరంలో చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా, 2022 సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా, జులై 2024 సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా పనిచేశానని తెలియజేశారు. ఐదు సంవత్సరాలుగా తన వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.తాను చేసిన సేవలను గుర్తిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా రెండవసారిగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి , ఉమ్మడి జిల్లా కమిటీకి, తనకు శుభాకాంక్షలు అందజేసిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని సమాచార హక్కు చట్టం -2005 గురించి అవగాహన కల్పిస్తానని అన్నారు. సమాజ సేవ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన జగద్గిరిగుట్ట ఐలమ్మ సంఘం నాయకులు

ఐలమ్మ విగ్రహాలు జాతి ఐక్యతకు చిహ్నాలు

చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి

జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10 (ప్రభాత సూర్య) :** నవాబుల నిరంకుశ పాలనకు, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట ఐలమ్మ సంఘం పిలుపుమేరకు జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుపుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చిట్యాల ఐలమ్మ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగ స్థానిక కార్పొరేటర్ కొలకుల జగన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి రజక కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహెూన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామగుండం నాగరాజు, మైలారం రాజు, చంద్రమౌళి, మల్లయ్య, కే.సతీష్, ఆర్. ప్రసాద్, రాజు, సిహెచ్ రా జు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

సీపీఐ(ఎం) మున్సిపల్ సభ్యులు కుంచం వెంకటకృష్ణ



**తుర్కయంజాల్,సెప్టెంబర్ 10, ప్రభాత సూర్య:** సిపిఐ(ఎం) తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు కుంచ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి ఐలమ్మ 40వ వర్ధంతి పురస్కరించుకొని బ్రాహ్మణపల్లి చౌరస్తా లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు నక్కమల్ల యాదగిరి,నిమ్మ లక్ష్మయ్య, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**మర్రిగూడ సెప్టెంబర్ 10, (ప్రభాత సూర్య)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి ఐలమ్మ 40 వ వర్ధంతి, ప్రాథమి కొన్నత పాఠశాల రాంరెడ్డి పల్లి లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాడీ గ అంజయ్య, లెంకలపల్లి వెంకటేశ్వర్లు, శ్రీమతి రత్నకుమారి,, విద్యార్థులు చాకలి ఐలమ్మ, వేషధారణలో సాక్షాత్తు చాకలి ఐలమ్మ తలపించింది చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా విద్యార్థులు ,ఉపాధ్యాయులు, ఐలమ్మ వర్ధంతిని జరుపుకున్నారు

## తత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో మర్రిగూడలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు





**మర్రిగూడ ప్రభాతసూర్య10** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రం లో తత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ డాక్టర్లు దినేష్, సుమలత, విశ్వనాథ్ సహా అనుభవజ్ఞులైన స్టాఫ్ సభ్యులు కుశలకుమారి, వినోద్, మోహన్, విజయ్, నవీన్, అలీ, సారా పాల్గొని, గ్రామస్థుల ఆరోగ్య పరిరక్షణకు సేవలు అందించారు. వైద్య పరీక్షలు, మందుల పంపిణీతో గ్రామవాసులకు నైపుణ్య సేవలు అందించడంతో మంచి స్పందన లభించింది.

# సామాజిక అంతరాలపై గొంతెత్తిన గళం

ఆర్య సమాజ్ నేత, సామాజిక ఉద్యమ కారుడు స్వామి అగ్నివేశ్ (80) తెలంగాణ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చారు. దేశ వ్యాప్తంగా జరిగిన అనేక సామాజిక ఉద్యమాలకు, పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారు. స్వామి అగ్నివేశ్ భ్రూణహత్యలు, వెట్టిచాకిరి, మహిళా సమస్యలపై, సామాజిక అంతరాలపై గొంతెత్తారు. ప్రధానంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధనకు సంపూర్ణ మద్దతు తెలపడమే కాకుండా, ఉద్యమ కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పాల్గొని, ఉద్యమ కారులను బలం చేకూర్చారు. 1939 సెప్టెంబర్ 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళంలోని సనాతన బ్రాహ్మణ కుటుంబంలో 1939 సెప్టెంబర్ 21న జన్మించారు. ఆయన అసలు పేరు వేపా శ్యాంరావు. నాలుగేళ్లకే తండ్రి మరణించడంతో అనంతరం ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న శక్తి అనే రాజ్యంలో దివాన్ అయిన తన తాత వారింట పెరిగారు. కోల్‌కతా లోని సెయింట్ గ్జేవియర్ కాలేజీ న్యాయశాస్త్రం, వాణిజ్యంలో డిగ్రీలు సంపాదించారు. కోల్‌కతా లోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. సభ్యసాచి ముఖర్జీ అనే ప్రఖ్యాత న్యాయవాది వద్ద జూనియర్ లాయర్‌గా పనిచేశారు. ఆ తర్వాత సభ్యసాచి ముఖర్జీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అయ్యారు. ఆర్య సమాజ్ సూత్రాలతో 1970లో "ఆర్యసభ" అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అంతేకాక, ఆయన ప్రముఖ న్యాయవాదిగా మత పరమైన సమస్యలపై మాత్రమే కోర్టులో వాదించే వారు. ఎన్నో సామాజిక సమస్యలపై పోరాటం చేశారు. ఆడపిల్ల అని తెలిస్తే భ్రూణ హత్యలు ఎక్కువగా చేయిస్తున్న రోజుల్లో అందుకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల హక్కులు, భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మావోయిస్టులతో జరిగిన చర్చలకు ఆయన మధ్య వర్తిత్వం వహించారు. 1977లో హర్యానాలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతేగాక, మంత్రిగానూ ఆయన సేవలందించారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 1981లో ఆయన మంత్రిగా ఉన్న సమయం లోనే బాలల వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించేందుకు "బాండెడ్ లేబర్ లిబరేషన్ ఫ్రంట్"ను స్థాపించారు. మాయిస్టులతో చర్చలు జరపడంలో కీలకంగ పాత్ర పోషించారు. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా గళమెత్తారు. ముఖ్యంగా ఢిల్లీ చుట్టుపక్కల ఉండే క్వారీల్లో కార్మికుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. హత్యానేరం ఆరోపణల్లో 14 నెలలు జైలు శిక్ష కూడా అనుభవించారు.



2011వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో అగ్నివేష్ కూడా పాలు పంచు కున్నారు. కొందరు నిరసన కారులు తన మీద వ్యక్తిగత, రాజకీయ ఎజెండాలతో దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆయన ఆందోళనల నుంచి విరమించు కున్నారు. 2011 సంవత్సరంలోనే మావోయిస్టులు కిడ్నాప్ చేసిన ఐదుగురు ఛత్తీస్‌గఢ్ పోలీసులను విడిపించడంలో మావోయిస్టులతో జరిపిన బృందంలో అగ్నివేష్ కూడా ఒకరు. 1970లో సన్యాసం స్వీకరించారు స్వామి అగ్నివేష్. అయితే, ఆయన మీద హిందూ వ్యతిరేక ముద్ర పడింది. ఒడిశాలోని పూరీ జగన్నాథ్ ఆలయాన్ని హిందుయేతరుల కోసం కూడా తెరవాలంటూ ఆయన డిమాండ్ చేశారు. హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే అమర్‌నాథ్ శివలింగం కేవలం ఓ మంచు ముక్క అంటూ అగ్నివేష్ కామెంట్స్ చేయడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.సామాజిక కార్యకర్త స్వామి అగ్నివేశ్‌పై జార?ండ్ తదితర ప్రాంతాలలో ఆయనపై ఏబీవీపీ, బీజేవైఎం, బీజేపీ కార్యకర్తలు పలుమార్లు దాడులు కూడా చేశారు. అయితే, అగ్నివేష్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కోట్లాది మంది మనోభావాలను దెబ్బ తీయడం సరికాదని స్పష్టం చేసింది. సెంటిమెంట్ మిళితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. 2008లో ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో జరిగిన జమైత్ ఉలేమా ఈ హింద్ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలకు హిందూ సంఘాల నుంచి ప్రతిఘటన ఎదురైంది. ఎవరో కొందరు ఉగ్రవాదులు చేసే తప్పుడు పనులకు మొత్తం మతాన్ని తిట్టడం సరికాదని ఆయన అన్నారు. అసలు అమెరికానే నెంబర్ వన్ టెర్రరిస్టు అని కూడా అన్నారు. అగ్నివేష్ బిగ్ బాస్‌లో కూడా పాల్గొన్నారు. 2011 సంవత్సరంలో నవంబర్ 8 నుంచి 11 వరకు హిందీ బిగ్ బాస్ హౌస్‌లో అతిథిగా ఉన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులతో జరిగిన చర్చలకు ఆయన మధ్యవర్తిత్వం వహించారు. భిన్న మతాల మధ్య పలు అంశాలపై ఆయన వారధిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమానికి స్వామి అగ్నివేష్ మొదటినుంచి సంపూర్ణ మద్దతుగా నిలిచి, ఉద్యమ సందర్భంలో జరిగిన సమావేశాలు, కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారు. కాలేయ సంబంధిత సమస్యతో ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో చేరి, శరీరంలో కొన్ని అవయవాలు విఫలం (మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్) చెందడంతో కొద్ది రోజులు ఆయన వెంటిలేటర్ పైనే చికిత్స పొందుతూ, 2020 సెప్టెంబర్ 11న శుక్రవారం మృతి చెందారు. ఆధ్యాత్మికం, మత పరమైన అంశాలపై స్వామి అగ్నివేశ్ పలు పుస్తకాలు కూడా రాశారు. రాజీవ్ గాంధీ నేషనల్ సద్భావనా అవార్డు, రైట్ లైవ్లీహుడ్ అవార్డులు ఆయనను వరించాయి.

# ఆల్‌ఖైదా ఉగ్రదాడి మరువగలమా!

సెప్టెంబరు 11 ఘటనగా పేరెన్నిక గన్న న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ మీద దాడి జరిగి నేటికి 24 ఏళ్లు గడిచింది. ఈ సంఘటన ద్వారా బిన్ లాడెన్ గురించి ప్రపంచానికి మొత్తం తెలిసింది. అయితే కార్యాన్ని తన చేతుల మీద నిర్వహించిన వ్యక్తి లాడెన్ కాగా దీనికి సూత్రధారి మాత్రం వేరే ఉన్నాడు. 2001 సంవత్సరం సెప్టెంబరు 11న మంగళ వారం ఉదయం 8.45కు అమెరికా దేశంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ పైన లాడెన్ టీమ్ జరిపిన దాడులను చరిత్ర అంతత్వరగా మరవలేదు. ప్రపంచ దేశాలన్నీ ఒక్కసారిగా ఈ ఘటన కారణంగా ఉలిక్కి పడ్డాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలపై ఆల్‌ఖైదా పక్కా వ్యూహంతో జరిపిన దాడులవి. ఆ రోజు ఉదయం 10 మంది ఆల్‌ఖైదా తీవ్రవాదులు.. వాణిజ్య సేవలందించే నాలుగు ప్రయాణికుల జెట్ విమానాలను దారి మళ్లించారు. హైజాకర్లు రెండు విమానాలను న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్(ప్రపంచ వాణిజ్య సంస్థ)కు చెందిన జంట సౌధాలను ఢీ కొట్టించారు. సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలకు చెందిన వారే ఈ ఘటనకు పాల్పడినట్లు తర్వాతి కాలంలో గుర్తించారు. ఈ బృందానికి అప్పటి ఆల్‌ఖైదా నాయకుడు ఓసామా బిన్ లాడెన్ నేతృత్వం వహించారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన దాడి ఘటనలో ప్రయాణికు లందరూ, భవనాల్లో పనిచేస్తున్న అనేక మంది ఇతరులు దుర్మరణం పాలయ్యారు. రెండు సౌధాలు(భవనాలు) అందరూ చూస్తుండగానే గంటల వ్యవధిలో కుప్పకూలి పోయాయి. సమీపంలోని భవనాలు ధ్వంసం అవడం, మరికొన్ని పాక్షికంగా దెబ్బతినడం జరిగింది. మూడో విమానాన్ని హైజాకర్లు వాషింగ్టన్ డీ సీ కి వెలుపల ఉన్న ఆర్లింగ్టన్, వర్జీనియాలోని పెంటగాన్ పైకి వదిలారు. నాలుగో విమానాన్ని అందులోని కొందరు ప్రయాణీకులు మరియు విమాన సిబ్బంది తిరిగి దానిని నియంత్రించే ప్రయత్నం చేసినప్పుడు, గ్రామీణ పెన్సిల్వేనియా లోని షాంక్స్ విల్లేకి సమీపంలో ఉన్న ఒక మైదానంలో అది కుప్ప కూలింది. దీనిని హైజాకర్లు వాషింగ్టన్ డీ సీ వైపుకు మళ్లించారు. విమానాల్లో ప్రయాణించిన ఏ ఎక్కరూ ప్రాణాలతో బయట పడలేదని వార్తా సంస్థలు నివేదించాయి. 2001 సెప్టెంబరు 11 దాడుల్లో 2763 మంది బాధితులు, 19 మంది హైజాకర్లు మరణించారు. న్యూయార్క్ ప్రభుత్వారోగ్య శాఖ నివేదిక ప్రకారం, జూన్ 2019 నాటికి అగ్నిమాపక దళ సిబ్బంది మరియు పోలీసులు సహా రక్షణ చర్యల్లో పాల్గొన్న 836 మంది మరణించారు. రెండు



భవనాల్లో దుర్మరణం పాలైన మొత్తం బాధితుల్లో 343 మంది అగ్నిమాపక దళ సిబ్బంది, 23 మంది న్యూయార్క్ నగర పోలీసులు, 37మంది పోర్ట్ అథారిటీలకు చెందిన పోలీసు అధికారులు ఉన్నారు. ఇంకా పెంటగాన్ భవనంపై జరిగిన దాడుల్లో అమెరికన్ ఎయిర్ లైన్స్ కు చెందిన 64 మంది, భవనాన్ని ఢీ కొన్న అమెరికన్ ఎయిర్ లైన్స్ ఫ్లయిట్ లోని 77 మందితో సహా 189 మంది ప్రాణాలు కోల్పోయారు. పెన్సిల్వేనియాలో కుప్ప కూలిన ఫ్లయిట్ లోని 44 మంది ప్రాణాలు అనంత వాయువులలో కలిసి పోయాయి. మరణించిన వారిలో అత్యధికులు సాధారణ పౌరులే. వారిలో 78 కి పైగా ఇతర దేశాలకూ చెందిన వారున్నారు. సెప్టెంబర్ 11 దాడుల కుట్ర వెనుక ప్రధాన సూత్రధారి ఖలీద్ షేక్ మహ్మద్. 1996లో అతను తన వ్యూహాన్ని ఒసామా బిన్ లాడెన్‌కు వివరించాడు. ఆ సమయంలో, బిన్ లాడెన్ మరియు అల్ ఖైదాలు మార్పు దశలో ఉన్నాయి. సూడాన్ నుంచి తిరిగి ఆఫ్గనిస్తాన్‌కు మకాం మార్చు కున్నారు. 1998 ఆఫ్రికన్ దౌత్య కార్యాలయంపై బాంబు దాడులు మరియు బిన్ లాడెన్ యొక్క 1998 ఫత్వా ఒక మలుపును గుర్తించాయి. అంటే బిన్ లాడెన్... అమెరికా సంయుక్త రాష్ట్రాలపై దాడులకు కుట్ర పన్నే యోచనలో ఉన్నట్లు అర్థమైంది. 1998లో విమానాల దారి మళ్లింపుకు వ్యక్తులకు శిక్షణ ఇవ్వడం సహా యూ.ఎస్. ఏ లో దాడులకు అల్‌ఖైదా సన్నద్ధ మవుతోందని అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కు డైరెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ తీవ్రవాద నిరోధన కేంద్రం తెలిపింది. అమెరికా రక్షణ శాఖ ఎంతో శక్తివంతమైనది, సీఐఏ ఎంతో ముందు చూపు కలిగి ఉన్నదైనప్పటికీ ఆల్‌ఖైదా టీమ్ పక్కా ప్రణాళికతో అనుకున్న విధంగా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పైన దాడులు జరప గలిగింది. 9/11సంబంధిత కమిషన్ 2004 జూలై 22న సమర్పిత తమ నివేదికలో, దాడుల కుట్ర వెనుక ప్రధాన సూత్రధారి వ్యూహ కర్తగా, ఖలీద్ షేక్ మహ్మద్ అని పేర్కొంది. ఈ సంఘటనకు బాధ్యుడని ప్రకటించుకున్న బిల్ లాడెన్ మే 2, 2011 నాడు యూఎస్ బలగాలు, పాకిస్తాన్‌లో లాడెన్ తల దాచుకున్న స్థలాన్ని గుర్తించి, లాడెన్ ను హత మార్చాయి. వి7 బిలియన్ డాలర్ లను ఆ నాటి బాధిత కుటుంబాలకు 2001 నుండి 2004 వరకు అందజేశారు. 18, 2001 డిసెంబర్ 18న అమెరికన్ కాంగ్రెస్ సెప్టెంబర్ 11వ తేదీని ఆ నాటి మృతుల జ్ఞాపకార్థం దేశభక్తుల దినంగా ఆమోదించింది. 2009లో అమెరికన్ కాంగ్రెస్, సేవ మరియు జ్ఞాపక దినంగా ప్రకటించింది.

## చైనా-ఇండియా బంధం బలపడేనా?

ప్రపంచ రాజకీయ వాతావరణం వేగంగా మారిపోతున్న తరుణంలో, ఆసియాలోని రెండు అతిపెద్ద దేశాలైన భారతదేశం, చైనాల మధ్య సంబంధాలు కొత్త మలుపు తిరిగాయి. భారతీయ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50% టారిఫ్‌ల భారం మోపిన వేళ.. ఎస్‌సీఓ వేదికగా భారత్, చైనా మైత్రీబంధం బలపడటం వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలకు దర్పణం పట్టింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మోడీ చైనాలో పర్యటించడం విశేషం. గల్వాన్ ఘటన తర్వాత ఉద్రిక్తతకు నిలయంగా మారిన సరిహద్దు సమస్యను పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ముందుకొచ్చాయి. షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సన్నాహక భేటీలో భాగంగా భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారత్-చైనా సంబంధాల్లో పరస్పర మైత్రి బంధం బలపడడం ఆర్థిక స్వావలంబన, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి కోసం ఆసియా దేశాలు వెతుకుతున్న దారిని ప్రతిబింబిస్తుంది. భారతీయులకు టూరిస్ట్ వీసాలు జారీ చేయడానికి చైనా ముందుకు రావడం, నేరుగా విమాన సర్వీసులను పునరుద్ధరించే ప్రక్రియ మొదలవడం వంటి నిర్ణయాలు పటిష్ట ద్వైపాక్షిక సంబంధాలకు దోహద పడతా యి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు సంకీర్ణ ప్రపంచ రాజకీయాల నడుమ భారత్-చైనా వ్యూహాత్మక భాగస్వా మ్యాన్ని బలపరుస్తున్నాయి. ఈ భేటీలో ఒక ముఖ్యమైన అంశం మూడో దేశ జోక్యాన్ని అనుమతించకుండా, పరస్పర వ్యూహాత్మక సార్వభౌమత్వాన్ని గౌరవించుకోవాలని ఇరుదేశాల మధ్య అంగీకారం ఏర్పడింది. ఇది భారతదేశం, చైనా రెండూ తమ స్వతంత్రతను కాపాడుకుంటూనే, పరస్పర ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలన్న ధృఢ సంకల్పానికి సంకేతం. అలాగే ఈ సమావేశంలో చర్చకు వచ్చిన మరో అంశం, చైనా కంపెనీలకు భారత్‌లో అవకాశాలు కల్పించడం ద్వారా విద్యుత్ వాహన రంగాన్ని వేగంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం. భారతదేశంలో పెరుగుతున్న ఇ-వాహన అవసరాన్ని తీర్చడంలో ఈ సహకారం కీలక పాత్ర పోషించగలదు. ఇరుదేశాల మధ్య పునర్నిర్మిత మైత్రి వాతావరణం, భారత్‌కు బ్రిక్స్, ఎస్‌సీఓ వంటి అంతర్జాతీయ వేదికలపై మరింత బలమైన నాయకత్వాన్ని అందించే అవకాశాన్ని తెలియజేస్తుంది. చైనా నుండి వస్తున్న మద్దతు, భారతదేశం విశ్వవ్యాప్తంగా ప్రభావాన్ని పెంచే అవకాశాలను ప్రసారం చేస్తోంది.

## పైనంపల్లి సర్పంచ్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

-సర్పంచ్ ఆశావాహుడు మారగాని అంజయ్య



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన మారగాని అంజయ్య ఈసారి సర్పంచ్ బరిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. పైనంపల్లి సర్పంచ్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అంటున్నారు. మరగాని అంజయ్య మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడుగా గ్రామ రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్నారు. పొంగులేటి వైసీపీలో పొంగులేటి ఎంపీగా గెలిచినప్పటి నుంచి ఆయన అనుచరుడిగానే కొనసాగుతున్నారు. ఆ గ్రామంలో బీసీ సామాజిక వర్గం ఎక్కువగా ఉండటంతో బీసీ రిజర్వేషన్ అమలు అయితే బీసీ రిజర్వేషన్ కేటగిరిలో సర్పంచ్ గా బరిలో దిగేందుకు పావులు కదుపుతున్నారు. మంత్రి పొంగులేటి ఆశీస్సులు కూడా తనకే లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటూ సర్పంచ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో సర్పంచ్ గా అవకాశం వస్తే పైనంపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు స్థానంలో ఉంచుతానని మారగాని అంజయ్య తెలిపారు.

# జీవవైవిధ్యానికి పుట్టిల్లు భారత్

భారత దేశం ప్రకృతి ప్రసాదించిన అరణ్య సంపదతో, జీవవైవిధ్యంతో, వన్య ప్రాణులతో విశిష్టమైన దేశంగా పేరుపొందింది. మన దేశ భూభాగంలో పర్వతాలు, నదులు, పచ్చని చెట్లు, ఔషధ మూలికలు, జంతువులు, పక్షులు సహజంగా లభించే ఈ అరణ్య సంపద మన పర్యావరణ సమ తౌల్యానికి, సాంస్కృతిక వారసత్వానికి, ఆర్థిక వ్యవస్థకు మూలం. అలాంటి అడవులను రక్షించడంలో తమ ప్రాణాలను అర్పించిన అటవీ సిబ్బందిని స్మరించు కోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం దేశ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ద్వారా వన రక్షకుల ధైర్యం, త్యాగం గుర్తు చేసుకుంటూ అడవుల విలువను జాతీయ స్థాయిలో ప్రతిపాదిస్తారు. అడవులను కాపాడటం కేవలం వృత్తిపరమైన విధి కాదు, అది ఒక సవాళ్లతో కూడిన కర్తవ్యం. అరణ్య సంపదను కాపాడే క్రమంలో ఫారెస్ట్ గార్డులు, రేంజర్లు, అధికారులు ప్రతిరోజూ అనేక కష్టసుఖాలు భరిస్తారు. వేటగాళ్లు, అక్రమ కలప మాఫియాలు, వన్యప్రాణి స్మగ్లర్లు వంటి నేరగాళ్లను అడ్డుకోవడంలో వారు నిరంతరం ప్రాణహానిని ఎదుర్కొంటారు. అనేక మంది తమ కర్తవ్యాలను నిర్వర్తించే క్రమంలో ప్రాణాలను త్యాగం చేశారు. అలాంటి వీరుల జ్ఞాపకార్థమే ఈ దినాన్ని పాటిస్తారు. ఈ దినోత్సవానికి వెనుక ఒక చారిత్రక సంఘటన ఉంది. 1730 సెప్టెంబర్ 11న రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ సమీపంలోని ఖేజర్లీ గ్రామంలో బిష్ణోయీ తెగ ప్రజలు అమర త్యాగం చేశారు. అప్పటి రాజు అభయ్ సింగ్ తన రాజభవనం నిర్మాణం కోసం కలప సేకరించమని సైనికులకు ఆదేశించగా వారు ఆ గ్రామంలోని చెట్లను నరికేందుకు వచ్చారు. అప్పుడు అమృతా దేవి అనే బిష్ణోయీ మహిళ చెట్లను రక్షించేందుకు అడ్డుపడింది. ఆమె ధైర్య సాహసాలను అనుసరించి గ్రామంలోని 363 మంది పురుషులు, మహిళలు, పిల్లలు చెట్లను హత్తుకొని నిలబడ్డారు. సైనికులు వారిని క్రూరంగా హత్య చేశారు. ఈ సంఘటనలో 363 మంది అమరుల త్యాగంతో చెట్లు రక్షించ బడ్డాయి. ప్రకృతిని కాపాడటానికి, పర్యావరణాన్ని నిలబెట్టడానికి ఈ బలిదానం ఎంత ముఖ్యమో ప్రపంచానికి ఈ సంఘటన చాటి చెప్పింది. ఈ స్ఫూర్తి దాయక చరిత్ర ఆధారంగానే 2001లో కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11ను జాతీయ అటవీ అమర వీరుల దినోత్సవంగా పాటించాలని ప్రకటించింది. ఈ దినోత్సవం లక్ష్యాలు స్పష్టమైనవే. అటవీ సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తించడం, వారికి గౌరవం ఇవ్వడం, అడవుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామిగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేయడం. కఠిన పరిస్థితుల్లో విధులు నిర్వహించే అటవీ సిబ్బందికి నైతిక మద్దతు ఇవ్వడం. అడవులు మన ఊపిరితిత్తులని, అవి లేకుండా మనుగడ అసాధ్యమని ప్రతీ ఒక్కరికి గుర్తు చేయడం. దేశవ్యాప్తంగా ఈ రోజు అనేక కార్యక్రమాలు జరుగుతాయి. అమర వీరుల స్మారక స్థలాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అటవీ శాఖలు ప్రత్యేక సభలు నిర్వహించి, త్యాగుల జాబితాను చదివి గౌరవం అర్పిస్తాయి. విద్యాసంస్థల్లో అరణ్య సంరక్షణ ప్రాముఖ్యతపై సదస్సులు, చర్చలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు. వృక్షారోపణ కార్యక్రమాలు చేపట్టి కొత్త చెట్లను నాటుతారు. విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞలు చేస్తారు.

# రాజీ మార్గమే -రాజ మార్గం

-అందరికి అందుబాటులో న్యాయం...

-లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి...

-చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి






**చౌటుప్పల్.సెప్టెంబర్ 10. ప్రభాత సూర్య:** చిన్న చిన్న కేసుల పరిష్కారానికి రాజీమార్గమే రాజ మార్గమని... ఈనెల 13 వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం చౌటుప్పల్ కోర్టులో న్యాయవాదులతో చౌటుప్పల్ ,నారాయణపురం , పోచంపల్లి మరియు చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ లతో సమావేశంను నిర్వహించి తగు సూచనలు చేశారు. చౌటుప్పల్ కోర్టు ప్రాంగణములో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ బెంచీ ఈనెల 13 వరకు ప్రతీరోజు నిర్వహించబడునని తెలిపారు. కేసుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ లను ఆదేశించారు. రాజీ చేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలనా కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎక్సైజ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు, కోర్టు వరకు రాకుండా ఉన్న బ్యాంకు, చిట్ ఫండ్, టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు, ప్రి లిటిగేషన్ కేసులు, పెండింగులో ఉన్న కేసులును కూడా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు . లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీలు లేని తీర్పును పొంది సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చని అన్నారు. వివాదాలను పెంచుకుంటూ పోతే జీవితకాలం కొనసాగుతాయని... శాంతియుతంగా చర్చించుకుని రాజీ కావడం వల్ల న్యాయం చేకూరుతుందన్నారు. లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# త్రిబుల్ ఆర్ రోడ్డు మా కోద్దు, మా భూములు మాకు ముద్దు

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం






**గట్టుప్పల్ ప్రభాతసూర్య 10** నల్లగొండ జిల్లా, గట్టుప్పల్: మండల కేంద్రంలో త్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం గారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గట్టుప్పల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా ధర్నా నిర్వహించి, రైతుల హక్కులను రక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంచారు. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణంతో రైతులు భారీగా తమ సారవంతమైన భూములను కోల్పోతున్నారని, ఇది స్వీకరించలేనిదని స్పష్టం చేశారు. అలైన్మెంట్ పూర్తిగా రైతుల అభిప్రాయం లేకుండా, నామాపురం, తేరటుపల్లి, వెల్మకన్నె గ్రామాల రైతుల ఆమోదం లేకుండా రూపొందించడం న్యాయప్రకారం కాదన్నారు. అలాగే, త్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణం చేపట్టాలంటే: భూమి భూమికి భూమి ఇవ్వడం, లేదా ఓపెన్ మార్కెట్ వాల్యూషన్ ఆధారంగా నాలుగింతల పెంపును కలిగి పరిహారం ఇవ్వాలని ఇతర జిల్లాల్లో మహబూబ్ నగర్, కల్వకుర్తి ప్రాంతాల్లో రైతులకు ఎకరానికి ?80–90 లక్షల నుండి కోటి రూపాయల వరకు నష్టపరిహారం చెల్లించిన దృష్టాంతాలను కలిగి చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా, భూములపై పనులు ప్రారంభించాల్సిన ముందు సరైన పరిహారాలు అందజేయాల్సినట్లుగా స్పష్టమైన డిమాండ్ చేశారు. ఇవి పాటించకుండా పనులను ప్రారంభిస్తే, సిపిఎం ఆధ్వర్యంలో మరింత ఉగ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బండ శ్రీశైలం గారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ సిపిఎం నాయకులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, అచ్చిన శ్రీనివాస్, పగిళ్ల శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం బిఆర్ఎస్ పార్టీ గట్టుపల మండల అధ్యక్షులు టి. శంకర్, ఇడెం కైలాసం బిఆర్ ఎస్ నాయకులు బాలం శ్రీను, అయిత రాజు హనుమంతు సిపిఎం నాయకులు బండ లింగయ్య, పగిళ్ల నరసింహ, విశ్వనాథ చారి, పెద్దగాని నరసింహ, హనుమంతు, పగిళ్ల శంకర్, శాయిబాబా, శంకర్, హరి, నరేష్, చిన్న నరసింహ తదితరులు.

# మన బస్తీ బాట అంటు ప్రజాసమస్యలా పై పోరెత్తిన మారబోయిన రవి యాదవ్.




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి అండర్ పాస్ బిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఉదయం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు,అక్కడినుండి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి. స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పనితీరు బాగాలేదని చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి సమస్య పూర్తి పరిష్కారం కావాలని కోరారు, మున్సిపాలిటీ వాళ్లు పాటించుకోవట్లేరు, ప్రభుత్వం పాటించుకోవట్లే, మరి మా బతుకులకి విలువ లేదా అని ఆవేదన పడుతున్నారు పాపిరెడ్డి ప్రజలు, కెసిఆర్ తెచ్చిన పదేండ్ల పాలనలో చేసిన రోడ్డులో ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి కాంగ్రెస్ చేసింది అని చెప్పుకొచ్చారు, బి ఆర్ ఎస్ వాళ్లు వచ్చి ఫోటోలు దిగి పోతున్నారు అని అన్నారు మరి ఇపుడు కనులకి కనిపిస్తలేదా అని కార్పొరేటర్ ని ఎమ్మెల్యే గాంధీని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్. రాములు, స్వామీనాథ్,వెంకటరెడ్డి, చారీ, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్,గడ్డం శ్రీనివాస్,సురేష్ యాదవ్,గడ్డం మహేష్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, జంగయ్య, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, రవి, మజీద్, వెంకటేష్,నర్సింహా, రామదేవి, స్వరూప, శశికల, దివ్య, నిరూప, అనిత, రాజేశ్వరి,ఆశ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# 79 సంవత్సరాల వృద్ధులను అరుదైన శస్త్ర చికిత్స చేసిన యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం




**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్డు ప్రాంతానికి చెందిన 79 సంవత్సరాల వృద్ధురాలు మేదరపు జానికమ్మ శ్వాసకోశ వ్యాధి మరియు గుండె సంబంధిత సమస్యలు తీవ్రమైన పొడి దగ్గు శరీర నొప్పులు కరోనరీ ఆర్టరీ వ్యాధి డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2 రక్తపోటు మరియు బ్రోన్సియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో బాధపడుతు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ను సంప్రదించగా యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించింది విజయవంతంగా ఆమె ప్రాణాలు కాపాడమని బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ బి విశ్వేశ్వరన్ పేర్కొన్నారు. హాస్పిటల్ లో జాయిన్ అయిన అప్పటికి పేషేంట్ పరిస్థితి క్లిష్టంగా ఉందని అధిక రక్తపోటు కీటోన్లతో రక్తంలో చక్కెర స్థాయిలు అనియంత్రంగా మరియు హైపోకలేమియా సమస్యలు ఉన్నాయని 2డి ఎకో) ఏ బి సి సీటి థొరాక్స్ సహా అవసరమైన పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల పైభాగం మరియు నోడ్యులర్ పరేన్అమల్ అస్పష్టత రెండింటిలోనూ తేలికపాటి సెంట్రలోబ్యులర్ ఎంఫిసెమాటస్ మార్పులను ఇన్పెక్టివ్ కారణాన్ని సూచిస్తున్నట్లు వెల్లడించాలని అన్నారు. ఆమెకు అధునాతన పల్మనరీ మరియు కార్డియాక్ కేర్ అందించబడిందని ఇందులో ఐ వి యాంటీబయాటిక్స్ నెబ్యులైజేషన్ నాన్-ఇన్వాసివ్ వెంటిలేషన్ హైపర్ టెన్షన్ కోసం ఎన్ టి జీ ఇన్ఫ్యూషన్ ఇన్సులిన్ ఇన్ఫ్యూషన్ మరియు పొటాషియం కరెక్షన్ ఉన్నాయి అని పల్మనాలజీ కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ బృందాల నుండి మల్టీడిసిప్లినరీ మద్దతుతో పేషేంట్ స్థిరమైన మెరుగుదల చూపించారు. మరియు ప్రస్తుతం క్లీనికల్గా స్థిరమైన ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు అని తెలిపారు. పేషేంట్ ఒకేసారి వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నందున ఈ కేసు సంక్లిష్టమైనదని సకాలంలో చికిత్స అందించడం అధునాతన పల్మనరీ కేర్ మరియు కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్తో సహకార ప్రయత్నాల ద్వారా మేము ఆమె పరిస్థితిని స్థిరీకరించగలిగాము. తీవ్రమైన అనారోగ్యం ఉన్న పేషేంట్లకు చికిత్స అందించడంలో బహుళ విభాగ విధానం యొక్క ప్రాముఖ్యత ఈ పేషేంట్ కోలుకోవడం ద్వారా తెలుస్తుందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్ సోమాజిగూడ మరియు మలక్పట్ హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు . చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది . అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది. యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది . సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.

## గోదావరి వారి విందు మర్యాద.. మొదటి బ్రాంచ్ ప్రారంభం....



**మాదాపూర్ ప్రభాత సూర్య :గోదావరి వారి విందు మర్యాద** మొదటి బ్రాంచ్ మాదాపూర్ పరిధిలోని గుట్టల బేగంపేట్ లో బుధవారం రోజున ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా పీ. ఏ సీ.చైర్మన్ ఆర్కెపూడి గాంధీ, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోదావరి వారి విందు మర్యాద మేనేజర్ డైరెక్టర్ సత్య వరప్రసాద్ ఉండ్రు , విక్రమ్ బొడిగే వారు మాట్లాడుతూ.. తెలంగాణ లోని ఆంధ్ర స్టైల్ రుచులను పరిచయం చేసే గోదావరి పులావ్, ఆంధ్రా బిర్యానీ, చైనీస్ పోర్ 4 ఏ ఎమ్ బిర్యాని లతో బోజన ప్రియులను ఆకర్షించే రుచి కరమైన తెలంగాణలో ఆంధ్ర స్టైల్ రుచులు అందించే మా గోదావరి విందు మర్యాద ను సందర్శించి రుచికరమైన ఆహారంను ఆరగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ తో పాటు ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్, నూకల ప్రేమ్ యాదవ్, హరి తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాస్థాయి క్రీడలకు ట్రినిటీ విద్యార్థులు ఎంపిక



**చౌటుప్పల్.సెప్టెంబర్ 10. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, తంగడపల్లి గ్రామంలోని ముస్కు మధుసూదన్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో నిర్వహించినటువంటి చౌటుప్పల్ మండల స్థాయి అండర్ 14-17 క్రీడల ఎంపికలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు.బాల బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగంలో అండర్-14 బాయ్స్ ఖో ఖో విభాగంలో ఎస్. జస్వంత్, బి చరణ్ సాయి, అండర్ -17 బాయ్స్ ఖో ఖో విభాగంలో ఎన్. మణి శ్రీకర్, అండర్- 17 బాయ్స్ వాలీబాల్ విభాగంలో ఎస్. శ్రీ హర్ష, అండర్ -14 గర్ల్స్ కబడ్డీ విభాగంలో కే.మనీషా, అండర్- 17 గర్ల్స్ ఖో ఖో విభాగంలో వి.దీక్షిత, అండర్ -17 బాయ్స్ కబడ్డీ విభాగంలో ఎస్.నరసింహారెడ్డి, కే.మనోజ్, పి.నిశాంత్, అండర్- 14 బాయ్స్ కబడ్డీ విభాగంలో కే. నరసింహ, వి. యశ్వంత్, అండర్ -14 గర్ల్స్ ఖో ఖో విభాగంలో బి.హన్సిక జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యానట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... జిల్లాస్థాయి క్రీడల్లో విద్యార్థులు విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను,వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జీని మంజుల అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు ఎంపిక



**చౌటుప్పల్. సెప్టెంబర్ 10. ప్రభాత సూర్య :** 69వ ఎస్ జి ఎఫ్ పాఠశాలల క్రీడల సందర్భంగా తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో మంగళ,బుధ వారాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్ణయించిన కబడ్డీ ,వాలీబాల్, క్రీడలలో చౌటుప్పల పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు టీ. హర్షిత్ రెడ్డి, కే. జయచంద్ర లు సీనియర్ వాలీబాల్ విభాగంలో, బి. నిఖిల్ రెడ్డి , కే సాత్విక్, సీనియర్ కబడ్డీ విభాగంలో, ఎన్ నిరూప్ కుమార్, ఏ సాత్విక్ లు జూనియర్ కబడ్డీ విభాగం లో జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కాబడిన విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలియజేశారు. విద్యార్థులను, పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు సందీప్ ని పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించి జిల్లాస్థాయి క్రీడల్లో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత



**చౌటుప్పల్.సెప్టెంబర్10. ప్రభాత సూర్య** మూడు నెలల కుట్టు మిషన్ శిక్షణకు భవనం కావాలని 32 మంది మహిళ శిక్షణార్థులు కోరుతూ బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...3 నెలల కుట్టు శిక్షణా కేంద్రానికి అభయ ఫౌండేషన్ భవనం, రాయల్ యూత్ అసోసియేషన్ బిల్డింగ్, షాదిఖాన లలో ఒకదానిని మూడు నెలలు శిక్షణకు కేటాయించవలసిందిగా కోరుతూ 32 మంది శిక్షణార్థులు అయిన మహిళలు కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి మహిళా శిక్షణార్థుల అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందిస్తూ.. తప్పకుండా సాయం చేస్తానని, లబ్ధి పొందేలా చూస్తానని తెలియజేశారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాల చందర్, ఇన్స్ట్రక్టర్ డి.లావణ్య , శ్యామ్, కుట్టు మిషన్ మహిళా శిక్షణార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు- కుంభం శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 10 ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయం నందు నాబార్డ్ మరియు టీజీ క్యాబ్ సౌజన్యంతో అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సును బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇట్టి సమావేశానికి నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్ ముఖ్యఅతిథి గా పాల్గొని నాబార్డ్ వారు అందిస్తున్న వివిధ పథకాలు గురించి వివరించారు ముఖ్యంగా ఎస్ హెచ్ జి సంఘాలకు అతి తక్కువ వడ్డీకి నాబార్డ్ రి ఫైనాన్స్ ద్వారా రుణాలు ఇచ్చు విధానాలను వివరించారు. అదేవిధంగా సి జి టి ఎం ఎస్ ఇ కింద బ్యాంకు రిజిస్టర్ అయినచో ఐదు కోట్ల వరకు ఎలాంటి కోలాటరల్ సెక్యూరిటీ లేకుండా సబ్సిడీ లోన్స్ ఇచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి సమావేశానికి వచ్చిన నాబార్డ్ సీజీఎం కి మరియు డిఆర్డిఏ పిడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా నాబార్డ్ రిఫైనల్స్ ద్వారా మహిళా సంఘాలకు అతి తక్కువ వడ్డీకే పెద్ద ఎత్తున రాయితీ రుణాలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభమైనదని మరియు సి జి టి ఎం స్ ఇ కింద రిజిస్ట్రేషన్ ప్రాసెస్ లో ఉందని త్వరలోనే పూర్తవుతుందని



పేర్కొన్నారు తద్వారా సి జి టి మ్ స్ ఇ స్కీం ద్వారా పెద్ద ఎత్తున సబ్సిడీ లోన్స్ ఇస్తామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాబార్డ్ ఇతర ఆఫీసర్లు, అగ్రికల్చర్ ఆఫీసర్స్, బ్యాంకు సీఈఓ శ్రీ శంకర్రావు గారు, బ్యాంక్ జిఎం శ్రీమతి నర్మద గారు, ఇతర బ్యాంక్ ఆఫీసర్స్, బ్యాంకు మేనేజర్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర ఫుడ్ కోర్ట్ ప్రారంభం



**నల్గొండ సెప్టెంబర్ 10 ప్రభాత సూర్య** నల్లగొండ పట్టణం , బి టి ఎస్ కలెక్టరేట్ ప్రాంతంలో నూతనంగా నెలకొల్పిన శ్రీ వెంకటేశ్వర ప్రజా కోర్టును నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఆహార పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని, నల్లగొండ జిల్లా ప్రజలందరూ , శ్రీ వెంకటేశ్వర ఫుడ్ కోర్ట్ సందర్శించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు , పున్నా గణేష్, మమ్మద్ ఇబ్రహీం, , శ్రీ వెంకటేశ్వర ఫుడ్ కోర్టు యజమానులు శ్రవణ్ కుమార్, వినోద్ ,సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**తుర్కయంజాల్,సెప్టెంబర్ 10, ప్రభాత సూర్య:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో రాగన్నగూడలోని ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీ, కమ్మగూడలోని సుందరయ్య కాలనీ,తుర్కయంజాల్ చౌరస్తాలో (చాకలి) చిట్యాల ఐలమ్మ గారి 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం నాయకులు కార్యకర్తలు పార్టీ సభ్యులు,సానుభూతిపరులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యులు ఏం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులు,తుర్కయంజాల్ పట్టణ కార్యదర్శి డి.కిషన్ మాట్లాడుతూ వీర తెలంగాణ విప్లవ రైతాంగ సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని అన్నారు. నేడు ఆర్ఎస్ఎస్- బిజెపి వారు హిందూ ముస్లిం కొట్లాటగా వాస్తవ చరిత్రను వక్రీకరించి చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. చరిత్రకు వక్రభాష్యాలు చెప్పడం అబద్ధాలను ప్రచారం చేయడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవచేసారు. చిట్యాల ఐలమ్మ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని, కమ్యూనిస్టు నాయకురాలని భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఎర్రజెండా చేతబట్టి రజాకార్లకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత అని కొనియాడారు. నిజాం రాజు పరిపాలనలో విసునూరు దేశ్ ముఖ్, రామచంద్ర రెడ్డి అనే హిందూ భూస్వానికి వ్యతిరేకంగా తన భూమి రక్షణ కోసం సమరశీలంగా పోరాడారని కొనియాడారు నేటి సమాజంలో దోపిడీ పీడనలకు గురవుతున్న వారంతా ముఖ్యంగా



మహిళలు ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం,హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ నాయకులు జె ఆశీర్వాదం, బడుగు మాల్యాద్రి,కే వెంకటకృష్ణ, పీ.శ్రీనువాసులు,గనిపల్లి రాములు, నక్కల్ల యాదగిరి,కొండిగారి శంకర్, నిమ్మ లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చందన పాఠశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**చౌటుప్పల్.సెప్టెంబర్ 10. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన పాఠశాలలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చాకలి ఐలమ్మ వర్ధంతిని పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, అధ్యాపక బృందం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ... ఐలమ్మ రజక కులంలోన పుట్టి రత్నదీపమై మెరిసిందని,తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన శైలిలో వీరత్వాన్ని చాటిందని, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడి నిలిచిన మొదటి మహిళా అని కొనియాడారు. చాకలి ఐలమ్మ లాంటి వీరవనితను ఆదర్శంగా తీసుకొని అందరూ అన్యాయం ఎక్కడ జరిగినా ఎదిరించాలని, న్యాయపోరాటంతో ఏదైనా సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.స్వప్న, పద్మ,అర్చన,జీ.స్వప్న జగదీశ్వరి, కవిత,దీప,లావణ్య, ఉష, తేజ,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

నిజాం నిరంకుశ పాలనకు దొరల పెత్తనానికి వ్యతిరేకంగా వీర వనిత చాకలి ఐలమ్మ

కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాత సూర్య) :** తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిరంతరం అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం అని కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శేరి సతీష్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె కేవలం ఒక వ్యక్తి కాదు, నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటానికి ప్రతీక. ఆమె ధైర్యసాహసాలు, పోరాట పటిమ తరతరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. 1940ల కాలంలో దొరల అరాచకాలకు వ్యతిరేకంగా నిలబడడం అనేది సామాన్య విషయం కాదన్నారు. అప్పుడు ఆమె చూపిన తెగువ, పోరాట స్ఫూర్తిని మనమంతా స్మరించుకోవాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకురాలిగా, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పోషించిన పాత్ర అద్భుతం అన్నారు. తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవడానికి, ధాన్యాన్ని దొర దోచుకోకుండా ఆమె చేసిన తిరుగుబాటు తెలంగాణ ప్రజల పోరాటాలకు ఊపిరిపోసిందన్నారు. ఈ పోరాటం తెలంగాణ ప్రజల్లో ఒక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు.దచాకలి ఐలమ్మ జీవితం మనకు ఒక సందేశాన్ని ఇస్తుందని, అన్యాయం జరిగినప్పుడు, అణచివేత ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ పోరాడాలని సూచించారు. ఆమె పోరాట స్ఫూర్తిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక ఆమె వంటి వీర వనితల త్యాగాలు ఉన్నాయని, వారి ఆశయాలను మనం కొనసాగించాలని కోరారు. ఆమె స్ఫూర్తితో ప్రజా సమస్యలపై



పోరాడడానికి మనం సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

## ఫాగింగ్ మిషన్లను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి



**చౌటుప్పల్. సెప్టెంబర్10.ప్రభాత సూర్య :** చౌటుప్పల పట్టణంలో దోమల బెడదా ఎక్కువగా ఉందని, పలు వార్డుల నుంచి ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా ప్రస్తుతానికి కార్యాలయంలో అందుబాటులో ఉన్న రెండు ఫాగింగ్ మిషన్లు సరిపోవని భావించిన కమిషనర్ రెండు వార్డులకు ఒక ఫాగింగ్ మిషన్లు చొప్పున 10 ఫాగింగ్ మిషన్ లను నూతనంగా ఏర్పాటుచేసి వారి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు . ఫాగింగ్ మిషన్లను మున్సిపల్ సిబ్బందికి అప్పగించి 20 వార్డులలో ప్రతిరోజు ఫాగింగ్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలోని కాలి స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నం

స్థానిక ప్రజల ఫిర్యాదుతో స్పందించిన హైడ్రా

భారీ బందోబస్తు మధ్య ప్రభుత్వ స్థలం చుట్టూ కంచే నిర్మించిన హైడ్రా

హర్షం వ్యక్తం చేసిన స్థానిక సంక్షేమ సంఘం నాయకులు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలని సెకండ్ ఫేస్ లో హైడ్రాధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వేట సాగించారు. కూకట్ పల్లి మండలం ఆల్విన్ కాలని లాస్ట్ బస్టాప్ లో ఉన్న సర్వే నంబర్ 276 లోని రెండు ఎకరాల ముప్పై ఆరు గుంటల కాళీ స్థలం కబ్జాకు గురవుతుందని, సంక్షేమ సంఘం ఫిర్యాదుతో కాళీ స్థలం చుట్టూ హైడ్రా ఇన్స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తుతో వచ్చిన హైడ్రా సిబ్బంది కోర్టు వివాదంలో ఉన్న కాళీ స్థలం చుట్టూ



కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, స్థలం ఖాళీ గా ఉండటంతో



అక్రమ పార్కింగ్ కు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారిపోయిందని పలు మార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఈ స్థలం కోర్టు వివాదంలో ఉందని, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో హైడ్రా అధికారులను ఆశ్రయించడం వలన అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేస్తున్నారని తెలిపిన సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు.

## నీలకంఠ నరసింహ సత్తమ్మ ఆరవ వర్ధంతి కార్యక్రమం

తిరుగండ్లపల్లి గ్రామంలో సిపిఎం నేతలు నివాళులర్పణ

**మర్రిగూడ ప్రభాత సూర్య 10** నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలం, తీరుగండ్లపల్లి:నీలకంఠ నరసింహ సత్తమ్మ గారి ఆరవ వర్ధంతి సందర్భంగా మర్రిగూడెం సిపిఎం మండల కమిటీ నాయకులు సర్వోజి రామలింగ చారి మరియు కొత్త యాదయ్య, ఘనంగా పాల్గొని, సిపిఎం మండల సహాయ కారదర్శి గౌరవించిన నేత నీలకంఠం రాములు, తల్లిదండ్రులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సల్వోజు రామలింగ చారి, మాట్లాడుతూ, ఎర్ర జెండా చేతబట్టి ఎన్నో సంకల్పాలతో పోరాటాలు చేసి, ప్రజాస్వార్థం కోసం బలిపడ్డ మన తల్లిదండ్రులు గొప్ప మహానుభావులు అని ప్రత్యేకంగా గుర్తు చేశారు.“మన తల్లిదండ్రుల ఆ పోరాట వారసత్వాన్ని మనం కొనసాగించాలి. వారి అంకితభావం, సమర్పణ మన కర్తవ్యం” అంటూ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. ఈ వర్ధంతి సభలో పాల్గొన్న వారు తిరుగండ్లపల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి చలం ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులుఏరుకొండ రాఘవేందర్, కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం

-వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్.సెప్టెంబర్ 10. ప్రభాత సూర్య :** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను మండల రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలోని చాకలి ఐలమ్మ విగ్రహనికి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని యువతరం అలవర్చుకోవాలన్నారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం సాగించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తి కి నిదర్శనమని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, తంగడపల్లి మాజీ సర్పంచ్ దయాకర్ చారి, బాతరాజు యాదయ్య, రజక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కానుగు బాలరాజు, పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, సామకుర యాదయ్య, మలిగే నరసింహ, మలిగే జంగయ్య, మలిగే బాలకృష్ణ, భాతరాజు ధనుంజయ, బాతరాజు దశరథ, భాతరాజు వెంకటేష్, ఐతరాజు లక్ష్మయ్య, పాలమాకుల కృష్ణ, కానుగు సతీష్, మలిగే మధు, మలిగే యాదగిరి, రావుల ముత్యాలు, బాతరాజు ధనుంజయ, పగడాల అంజయ్య, కానుగు శివ, బాతరాజు ముత్యాలు, మలిగే ఐతరాజు, భాతరాజు లక్ష్మయ్య, ఐత రాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.






# ‘టూమచ్’ విత్ కాజోల్ ట్వింకిల్.. ఓటీటీ ప్రేక్షకుల కోసం బాలీవుడ్ నుంచి సరికొత్త టాక్ షో


బాలీవుడ్ అగ్ర తారలు కాజోల్, ట్వింకిల్ ఖన్నా ఓటీటీలోకి అడుగుపెట్టబోతున్నారు. వీరిద్దరూ కలిసి ప్రైమ్ వీడియోలో ఒక కొత్త టాక్ షోకు హోస్ట్‌లుగా వ్యవహరించబోతున్నారు. “టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్” పేరుతో రానున్న ఈ టాక్ షో కాఫీ విత్ కరణ్, బాలకృష్ణ అన్‌స్టాపబుల్ టాక్ షో లాగానే భారతదేశంలోని ప్రముఖ సెలబ్రిటీలతో ఇంటర్వ్యూలు చేయనుంది. మరోవైపు ఈ షోకి షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, అజయ్ దేవగన్, అక్షయ్ కుమార్ వంటి స్టార్స్ అతిథులుగా రానున్నారని సమాచారం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ టాక్ షో రాబోతుండగా.. తాజాగా ఈ షో స్ట్రీమింగ్ తేదీని ప్రైమ్ ప్రకటించింది. ఈ షోని సెప్టెంబర్ 25 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించింది.



# క్యూరియాసిటీ పెంచుతున్న ‘తెలుసు కదా’

టాలీవుడ్ యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ఇటీవల ‘జాక్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఈ మూవీ బాక్సాఫీసు వద్ద హిట్ అందుకోలేకపోయింది. అయినప్పటికీ హిట్ ఫ్లాప్ అని ఆలోచించకుండా సిద్దు జొన్నలగడ్డ వరుస సినిమాలు అనౌన్స్ చేస్తున్నాడు. ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘తెలుసు కదా’. వైవా హర్ష కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన సాంగ్స్, పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అక్టోబర్ 17న థియేటర్స్‌లోకి రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తున్నారు మూవీ మేకర్స్. తాజాగా, ‘తెలుసు కదా’ చిత్రబృందం ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ రాబోతున్నట్లు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ఈ సినిమా టీజర్ సెప్టెంబర్ 11న ఉదయం 11:11 గంటలకు విడుదల కాబోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సిద్దు జొన్నలగడ్డ దూరంగా ఉండగా.. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి ముగ్గురు బాల్కనీలో నిల్చొని సరదాగా మాట్లాడుకుంటున్న పోస్టర్ షేర్ చేసి క్యూరియాసిటీ పెంచారు. ఈ పోస్ట్‌కు “ప్రేమించడానికి జీవితం నీకు రెండు ఆప్షన్లు ఇస్తుంది.. లవ్ యూ2” అనే క్యాప్షన్ జత చేశారు.

# మాయమై.. మళ్లీ ఇన్నాళ్లకు



ఒక పెద్ద హిట్ ఇచ్చిన దర్శకుడికి.. తర్వాత అవకాశాల విషయంలో అసలే ఇబ్బందీ ఉండదు. కానీ పెట్టుబడి మీద ఐదారు రెట్లు లాభం తెచ్చి పెట్టిన ‘డీజే టిల్లు’ సినిమాను డైరెక్ట్ చేసిన విమల్ కృష్ణ విషయంలో మాత్రం భిన్నంగా జరిగింది. ఆ సినిమా క్రెడిట్ మొత్తం హీరో కమ్ రైటర్ సిద్ధు జొన్నలగడ్డ ఖాతాలోకి వెళ్లిపోవడంతో విమల్ కెరీర్ ముందుకు సాగలేదు. ‘డీజే టిల్లు’ సీక్వెల్ తీయాలనుకున్నపుడు విమల్ పక్కకు వెళ్లిపోయాడు. అతడి స్థానంలోకి మల్లిక్ రామ్ వచ్చాడు. ‘టిల్లు స్క్వేర్’ను ఎందుకు డైరెక్ట్ చేయట్లేదంటే తనకు వేరే కమిట్మెంట్లు ఉన్నట్లు చెప్పాడు విమల్. కానీ ‘డీజే టిల్లు’ వచ్చిన మూడేళ్ల వరకు విమల్ మరో సినిమా మొదలుపెట్టలేకపోయాడు. ఐతే ఎట్టకేలకు అతను కొత్త సినిమాను ప్రారంభించాడు. చిన్న చిన్న పాత్రలతో మొదలుపెట్టి లీడ్ రోల్‌లో నటించిన ‘సివరపల్లి’ వెబ్ సిరీస్‌తో మంచి పేరు సంపాదించిన రాగ్ మయుర్.. విమల్ కృష్ణ కొత్త సినిమాలో హీరోగా చేస్తున్నాడు. ఇటీవల ‘పరదా’ సినిమాలో అనుపమ పరమేశ్వరన్‌కు జోడీగా నటించిన రాగ్ మయూర్‌ను విమల్ ఒక ఫీచర్ ఫిలింలో ఫుల్ లెంగ్త్ హీరోగా పెట్టి సినిమా తీస్తున్నాడు. అల్లరి నరేష్‌తో ‘ఆ ఒక్కటి అడక్కు’ సినిమా తీసిన చిలక ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. థ్రిల్లర్ చిత్రాలతో మంచి పేరు సంపాదించిన శ్రీ చరణ్ పాకాల ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.




# శివ కార్తికేయన్ సెన్సేషనల్ కామెంట్స్

కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ ఇటీవల ‘మదరాసి’ మూవీతో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమా బాక్సాఫీసు వద్ద భారీ కలెక్షన్లు రాబడుతూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శివకార్తికేయన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. “తమిళ సినిమాలు ఆ నంబర్‌కి చేరువలోకి ఉన్నాయని నేను అనుకుంటున్నాను. మరికొన్నేళ్లలో రూ. 1000 కోట్లు కలెక్షన్లు సాధిస్తాయని నమ్ముతున్నాను. చాలా తమిళ చిత్రాలు ఈ మార్క్‌ని అందుకోలేకపోతున్నాయి. స్టోరీలో నాణ్యత లేకపోవడమో లేదా పాన్ ఇండియా సబ్జెక్ట్ కాకపోవడం వల్లనో దీనికి కారణం అనిపిస్తుంది. మూవీ క్వాలిటీ సంగతి పక్కనపెడితే టికెట్ రేట్లు కూడా తమిళనాడులో చాలా తక్కువగా ఉంటాయి. బెంగళూరు ముంబైలో ఉన్నట్లు ఇక్కడ ఉంటే ‘జైలర్’కు 800–1000కోట్లు వచ్చి ఉండేవి. అలా అని టికెర్ట్ రేట్లు పెంచమని నా ఉద్దేశం కాదు. మా సినిమాలు ఉత్తరాది ప్రేక్షకుల మనసులు గెలుచుకోవాల్సిన అవసరముందని నా అభిప్రాయం” అని చెప్పుకొచ్చాడు. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. శివకార్తికేయన్‌కు కొందరు సపోర్ట్ చేస్తుంటే మరికొందరు నెగెటివ్‌గా రియాక్ట్ అవుతున్నారు. ఇండరెక్ట్‌గా తెలుగు ఇండస్ట్రీ గురించే మాట్లాడాడని అంటున్నారు.



## క్రిష్-4కు లైన్ క్లియర్.. కానీ

బాలీవుడ్ సూపర్ స్టార్లలో ఒకడైన హృతిక్ రోషన్‌ను త్వరలోనే కొత్త అవతారంలో చూడబోతున్నాం. పాతికేళ్ల కెరీర్లో హీరోగానే కనిపించిన అతను.. తొలిసారిగా దర్శకుడి అవతారం ఎత్తబోతున్నాడు. తాను హీరోగా, తన తండ్రి దర్శక నిర్మాతగా వచ్చిన బ్లాక్ బస్టర్ ‘క్రిష్’ ఫ్రాంఛైజీలో భాగంగా నాలుగో చిత్రాన్ని స్వయంగా హృతికే డైరెక్ట్ చేయబోతున్నాడు. ఈ ఫ్రాంఛైజీలో తొలి మూడు చిత్రాలు కోయీ మిల్‌గయా, క్రిష్, క్రిష్–3 ఒకదాన్ని మించి ఒకటి హిట్టయ్యాయి. వీటిని డైరెక్ట్ చేసిన రాకేష్ రోషన్ చాలా ఏళ్ల కిందటే క్రిష్–4కు స్క్రిప్ట్ రెడీ చేశాడు. కానీ ఒకవైపు బడ్జెట్ సమస్యలు, మరోవైపు రాకేష్ రోషన్ ఆరోగ్య సమస్యలు ఈ సినిమాకు అడ్డంకిగా మారాయి. క్యాన్సర్ నుంచి కోలుకున్నాక కూడా ఈ సినిమాను పట్టాలెక్కించడానికి చాలా ప్రయత్నించాడు రాకేష్. కానీ ఆయన వల్ల కాలేదు. హృతిక్ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టాల్సి రావడంతో నిధులు సమకూరలేదు. బడ్జెట్ తగ్గిస్తే సినిమా చెడిపోతుందని రాకేష్ రాజీ పడలేదు. ఈలోపు ఆయనకు వయసు పెరిగి, ఓపిక తగ్గిపోయింది. దీంతో తాను ఆ సినిమాను డైరెక్ట్ చేయకూడదని నిర్ణయించుకున్నాడు. హృతిక్‌కే బాధ్యతలు అప్పగించేశాడు.



# పొలిటికల్ థ్రిల్లర్ స్టోరీతో ‘భద్రకాళి’.. ట్రైలర్ రిలీజ్

తమిళ సంగీత దర్శకుడు కమ్ హీరో విజయ్ ఆంటోని వరసపెట్టి సినిమాలు తీస్తూనే ఉంటాడు. ఈ ఏడాది ఇప్పటికే ‘మార్గన్’ అనే మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌తో వచ్చాడు. ఇప్పుడు పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జానర్?లో ఓ మూవీ చేశాడు. అదే ‘భద్రకాళి’. లెక్క ప్రకారం సెప్టెంబరు 5నే థియేటర్లలోకి వచ్చేయాలి. కానీ 19వ తేదీకి వాయిదా పడింది. తెలుగు, తమిళంలో ఒకేసారి రిలీజ్ కానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ సాగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తుంటే థ్రిల్లింగ్, పొలిటికల్ అంశాలు కనిపిస్తున్నాయి. సమాజంలోని దుష్టశక్తుల ఆటకట్టించే శక్తివంతమైన వ్యక్తిగా విజయ్ ఆంటోని పాత?( ఉండనుందని అర్థమవుతోంది. ఈవారం ‘మిరాయ్’, ‘కిష్కంధపురి’ లాంటి తెలుగు చిత్రాలు థియేటర్లలోకి రానున్నాయి. వచ్చే వారం రాబోతున్న ‘భద్రకాళి’కి పెద్దగా పోటీ లేదు. మరి ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలి?

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.